VISALLANDHRA VIJAYAWADA PHONE No 376

Public Relation, Hyd A. P.

విశాలాంధ్ర

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం A 203

సంపుటి 11] విజయవాడ * 30 జనవరి 1962 * మంగళవారం [సంచిక 294

రాజమండ్రి జట్లపనివారిచే రు 1016 ఎన్నికలనిధి

రాజమండ్రి, జనవరి 27

రాజమండ్రి నియోజక వర్గం కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలనిధికిగాను జట్ల లేబరు యూనియన్‌వారు రు 1016/- లు విరాళంగా యిచ్చారు దానితో బాటుగా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ప్రభాకర చౌదరిగారి విజయానికి తోడ్పడటానికి వార్డులలో ప్రచారంనిమిత్తం మొత్తం 68 మంది వాలంటీర్లను కేటాయించారు

సిమ్లాలో ముప్పయి గంటలపాటు మంచు వర్షం

సిమ్లా, జనవరి 29

గత శుక్రవారం ఉదయం నుండి దాదాపు ముప్పయి గంటలపాటు సిమ్లాలో ఎడతెరపి లేకుండా మంచుపడింది

ఎన్నికలముందు కాంగ్రెసు చేసే వాగ్దానాలు విశ్వసించకండి

విశాఖజిల్లా కణితిసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారి హెచ్చరిక

పధ్నాలుగేళ్లు గుత్తాధికారం చెలాయించినా ప్రజలకు కూడు, గుడ్డా, ఇల్లూ లభ్యం చేయలేకపోయారని విమర్శ

విశాఖపట్నం, జనవరి 27

"పధ్నాలుగు సంవత్సరాల గుత్తాధికార చలాయింపులో ధరలు అదుపులో పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం, సామాన్య ప్రజానీకానికి కూడు గుడ్డ తలదాచుకోడానికి యింతజాగా, యివ్వలేని ప్రభుత్వం మరో అయిదుసంవత్సరాలలోనో, పది సంవత్సరాలలోనో యీ ప్రజాసౌకర్యాలు కలుగచేస్తామన్న శుష్క వాగ్దానాలకు ప్రజలు మోసపోకూడదు" అని కణితి నియోజక వర్గంలోని కంచరపాలెంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలకార్యక్రమం సందర్భంలో జరుపబడిన సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు హెచ్చరించారు

సభకు కణితి నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పోతిన సన్యాసిరావుగారు అధ్యక్షత వహించారు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి, శాసనసభ్యులు శ్రీ యం విఠద్రంగారు వేదికమీద ఆసీనులయ్యారు

కంచరపాలెం గ్రామంలో గత 15 సంవత్సరాలలో ఎటువంటి సభ జరుపబడలేదు నేటిరాత్రి జరిగిన పెద్ద బహిరంగసభ చాలా సంచలనం కలుగచేసింది

శ్రీ రాజేశ్వరరావుగారు తమ ఉపన్యాసంలో ఈవిధంగా చెప్పారు

"1955 ఎన్నికలలో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే సెంటూ, కుంటా భూమికూడా తీసుకుంటారని, కమ్యూనిస్టు పార్టీని పెద్దభూతంలాగా చిత్రించి ప్రజలలో ఎన్నో అపోహలు కలిగించి, వోట్లుసంపాదించుకున్నారు నేడు మళ్లీ కమ్యూనిస్టులను ఎన్నికలలో గెలిపించినా, కాంగ్రెస్ అధికారంలోనికి రావడం తథ్యం కాబట్టి ఆపార్టీ ఏ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని, అంచేత వారికి వోటు చెయ్యడం వృధా అనీ, కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకివస్తే అరాచకత్వం పెరిగిపోతుందని, అనవసర భయాందోళనలు కల్పించి వోట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారు అయితే గత 14 సంవత్సరాల అనుభవం తరువాత, యిలాంటి కిల్లుబాటు మాటలకు, చైతన్యం చెందిన ఆంధ్ర ప్రజానీకం మోసపోదు

కాంగ్రెస్ 14 సంవత్సరాలపాటు అధికారంలో వుంది ఏమి సాధించిందికి? ఏ ప్రజా సమస్యలను పరిష్కరించిందికి? కేరళలో 28 మాసాలు తప్పించి, అన్ని రాష్ట్రాలలోను, కేంద్రంలోను, జిల్లా పరిషత్తులలోను అవిచ్ఛిన్నంగా కాంగ్రెస్ రాజ్యం చేసింది అయితే ఏమి ప్రయోజనం? ఆహార సమస్య తీర్చ గలిగిందా? నేటికి మూడవ ప్లాను లో కూడా 2,200 కోట్ల రూపాయల ఆహార పదార్థాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోడానికి ప్రణాళికలు తయారుచేసింది ధరలు చూస్తే చుక్కలు అంటుకొంటున్నాయి ప్రతి సామాన్యుడు నిత్యమూ వాడే చింతపండు సహితం ఈ నాడు రూపాయి తొమ్మిది అణాలకి అమ్ముతున్నది అంటే, కాంగ్రెసు పాలకుల దేశకానితనానికి అది చక్కని నిదర్శనం గుడ్డసంగతి చెప్పనే అక్కరలేదు ఇదివరకు సగటున 18 గజాలు వాడుతూంటే యిప్పుడు 15 8 గజాలే వాడుతున్నారు పట్టణాలలోను, పల్లెలలోను యిండ్ల సమస్య, యిండ్లజాగాల సమస్య అలాగే వుండిపోయింది ఈ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలేకనా? కాదు అని పరిష్కరించడానికి ఇష్టంలేక ఆహార సమస్య పరిష్కారం కావాలంటే భూసంస్కరణలు అవసరం అని అందరికీ తెలుసు కాంగ్రెసూ అదేచెబుతున్నది అయితే నేడు రాష్ట్రంలో వున్న జమీందార్లు రాజులు అందరూ కాంగ్రెసులోనే వున్నారు వారి వేలకొలది ఎకరాలు అలాగే వున్నాయి మరి భూసంస్కరణల పట్టం తెస్తే, దానివలన ఏ జమీందారుకీ ఏ భూస్వామికి సెంటుభూమి తరగలేదు కాగా, వారీనాడు భూసంస్కరణలు పాసిస్తారా?

ఇండ్లస్థలాల సమస్య తీసుకోండి 40 లక్షల బంజరు భూమి వుంది రాజకీయ బాధితులమని చెప్పి సంజీవరెడ్డిగారు నాలుగెకరాల యిండ్లస్థలాన్ని సంపాదించారు మరి అల్లూరి సత్యనారాయణరాజుగారు, మంతెన వెంకట్రాజుగారి సంగతి చెప్పకోక్కరలేదు సామాన్య ప్రజలకి, హరిజనులకి యిండ్లస్థలాలు కేటాయించడానికి, బంజర్లు పంచడానికి మాత్రం ఈవాయకులకు తీరికలేదు ఎందుచేతంటే ఈ బంజర్లు చాలా భాగం భూస్వాముల ఆక్రమణలో వున్నాయి వారిని తొలగించడం కాంగ్రెస్‌కు కిష్టంకాదు

కమ్యూనిస్టుపార్టీ ఏమీ సాధించడం లేదంటున్నారు ఎక్కడైనా హరిజనులకు, బీదవారికి యిండ్లస్థలాలు, బంజర్లు కేటాయింపు జరిగిందంటే అది కమ్యూనిస్టు పార్టీ ప్రజలను సంఘటితపరచి నిలబడి పోరాడినప్పుడే అది సాధ్యపడింది, బెజవాడలోను మల్కాపురంలోను గుడిసెలనుతీసివేసి, కొట్లను ఊడబెరకడానికి కాంగ్రెస్ పోలీసులు అధికారులు తయారైనప్పుడు, కమ్యూనిస్టుపార్టీ ప్రతిఘటిస్తేనే వారికి ప్రత్యామ్నాయస్థలాలు కేటాయించడం జరిగింది

కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తే అరాచకత్వం వస్తుందంటున్నారు నేడు దేశంలో చెలరేగిన మతకలహాలకు, కులతత్వాలకు, మూలం ఎవరు? ఎవరి హయాంలో యివి పెచ్చుపెరిగి పోయాయి కేరళలో కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి, ముస్లిలీగుతో చేతులుకలపడానికి కాంగ్రెస్ తయారైంది దాని దుష్ఫలితమే, యితరరాష్ట్రాలలోకూడా ముస్లింలీగుతలెత్తడం, జనసంఘంహిందూ మతతత్వం విజృంభించడం అందుచేత కాంగ్రెస్ నేడు తన మాయమాటలతో ఎవ్వరినీమోసపుచ్చలేదు

జమీందార్లు, జాగీర్దార్లు పోతే, కాంగ్రెస్‌కాలంలో క్రొత్తరకం జాగీర్లు వచ్చాయి అది మంత్రులు, వారి అనుయాయుల జాగీర్లు ప్లానింగు మంత్రి ఎడతెల రంగారెడ్డిగారే తీసుకొండి వారు మంత్రి అల్లుడు పంచాయతీ అధ్యక్షుడు బావమరది పంచాయతీ సమితి అధ్యక్షుడు తమ్ముడు మరో పంచాయతీ అధ్యక్షుడు ఇలాగ ఎక్కడికక్కడ పంచుకొంటున్నారు వీరితోనే కాంట్రాక్టర్ల కాలం కూడా క్రొత్తది వచ్చింది వారు మంత్రుల దగ్గరనుంచి ఆఖరికి కాంగ్రెసు టిక్కెట్లనుకూడా లక్షలు చేలు పెట్టి కొనేస్తారు ఎందుకు? అది పెట్టుబడి దానితో దానికి రెట్టింపో మూడురెట్లో ధనం సంపాదిస్తారు అందుకే నైజాం నవాబు కాలంలోనో, బ్రిటిష్ సామ్రాజ్యవాదం కాలంలోనో కట్టిన ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా వుంటే, కాంగ్రెసు పాలలో కట్టిన డాం ప్రాజెక్టు, సంకిలి బ్రిడ్జి మున్నగునవి గోదులపాలౌతున్నాయి

అంచేత ప్రజలు ఈ విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి కాంగ్రెస్ గుత్తాధికారానికి కళ్ళెం వేయడానికి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందని కోరారు

తరువాత శ్రీభద్రంగారుమాట్లాడుతూ, కంచరపాలెం సమీపంలో కలాసు, సంకరమెట్ట, చిన్నకొత్తూరు గ్రామాలలోని భూములను యుద్ధకాలంలో ప్రభుత్వం బళపరచుకొంటే, అక్కడి ప్రజలు రమారమి 1500 ఎకరాలను విడిచిపెట్టి కంచరపాలెంలోఇళ్ళు కట్టుకొనివున్నారు అయితే ఈ 14 సంవ

(మిగతా 4 వ పేజీలో)

గాంధీ మహాత్ముని 14 వ వర్ధంతి నేడే

క్యూబా పైదండయాత్రకు అమెరికా కుతంత్రం

అమెరికారాజ్యాల సంస్థ సభపై లాటిన్ అమెరికాదేశాల ప్రతినిధులఖండన

హవానా, జనవరి 28

ఉరుగ్వేలోని పుంటాడేల్ ఎస్టేటులో జరిగిన అమెరికారాజ్యాలసంస్థ సమావేశం క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా పన్నిన పన్నాగం మాత్రమేనని అక్కడ జరిగిన దక్షిణ అమెరికా దేశాల "ప్రజా మహాసభ" నిన్న నిశితంగా ఖండించింది

మహాసభకు వివిధ దక్షిణ అమెరికా దేశాలనుండి ప్రతినిధులుహాజరయ్యారు క్యూబా విప్లవం మానవ హక్కులను మన్నించలేదనడం వాస్తవం కాదనీ, తక్కిన దక్షిణ అమెరికా దేశాలకు ఆ విప్లవం ప్రమాదకరమైందనడం కూడ నిజంకాదని మహాసభ స్పష్టం చేసింది.

అమెరికారాజ్యాల సంస్థ సమావేశాన్ని ఈ మహాసభ ఖండించింది అది క్యూబాపైఅమెరికా చేస్తున్న కుట్ర మాత్రమే నీ, క్యూబాపై మరో దురాక్రమణ జరపడానికి చేసే ఎత్తుమాత్రమే నీ మహాసభ నిరసించింది ఇతరలాటిన్ అమెరికా ప్రజలపైన కూడా దురాక్రమణకు ప్రయత్నాలు సాగించడమే అమెరికా రాజ్యాల సమావేశ లక్ష్యమని కూడ ఈ మహాసభ వివరించింది

సూయజ్ కాల్వపై శత్రు విమానాలు

అరబ్‌రిపబ్లిక్‌చే రక్షణచర్యలు

కైరో, జనవరి 28

సూయజ్ కాల్వపైన ఎగురుతున్న గుర్తు తెలియని విమానాలపైన అరబ్ రిపబ్లిక్ విమానాలు నిన్నసాయంత్రం దాడి చేశాయి

ఎగిరిన విమానాలు శత్రువిమానాలని అధికార ప్రకటన తెలియజేసింది

ఈజిప్టులోని విమానాశ్రయాలన్నింటినీ మూసివేశారు తమదారిని మార్చుకోవలసిందిగా ఈజిప్టుకు వచ్చే విమానాలకు తెలియజేయడమైంది

29 వ తేదీన మళ్లీ కాల్పులు

29 వ తేదీన మళ్లీ గుర్తు తెలియని విమానాలు ఎగరడంతో అరబ్ రిపబ్లిక్ విమానాలు వాటిపైన కాల్పులు సాగించాయి దాంతో ఆ విమానాలు వెళ్ళిపోయాయి

భారతదేశ పాకిస్తాన్‌ల రక్షణ అవిభాజ్యమైనది

కెన్నెడీ సలహాదారు వాదన

కరాచీ, జనవరి 28

భారత పాకిస్తాన్‌ల రక్షణ "అవిభాజ్యమని" అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ప్రత్యేక సలహాదారు కిసింగర్ నేడిక్కడ అన్నారు

పత్రికా విలేకరుల సభలో ప్రసంగిస్తూ కిసింగర్ ఇంకా ఇలా అన్నారు

పాకిస్తాన్, భారతదేశాలు పరస్పర్ల సహకరించుకోవడం ద్వారానే అంభివృద్ధి చెందగలవని కిసింగర్ అన్నారు పాకిస్తాన్, అమెరికాలు కలిసి వ్యవహరించాలని ఆయన చెప్పారు

ఎంతటి బాధాకరమైన వివాదమయినప్పటికీ దాన్ని పరిష్కరించుకోనడంలో భారత, పాకిస్తాన్‌లు కమ్యూనిజాన్ని ఆహ్వానిసే అది ఆ రెండు దేశాలకు ప్రయోజనంకాదని కిసింగర్ వక్రిభావ్యం చెప్పారు

రైల్వేల జట్టుకు సంతోష్ ట్రాఫీ

బొంబాయి, జనవరి 28

జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్పుపోటీలలో రైల్వేలజట్టు ఫైనల్‌లో మహారాష్ట్ర జట్టును నేడు 3 0 గోలులతో ఓడించి సంతోష్‌ట్రాఫీనిగెలుచుకొంది 15 1 1

సహాయ నిరాకరణకే గ్రామాధికారులనిర్ణయం

రాష్ట్ర కార్యవర్గం ప్రకటన

హైద్రాబాదు, జనవరి 28

నిన్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశానంతరం రాష్ట్ర గ్రామోద్యోగులకు అనుకూలమైన ఫలితమేమీ రానందున తమ ఆందోళనను కొనసాగించాలని నేడిక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గంవారు నిశ్చయించారు

ఇవ్వాళ యీ కార్యవర్గం ఒక ప్రకటన చేస్తూ నిన్న మంత్రిమండలి సమావేశానంతరం ప్రభుత్వంచేసిన ప్రకటన పట్టి "కిన్నిటికి తుదుపు' మాత్రమేనని వర్ణించింది

వాస్తవంగా గ్రామోద్యోగాలు సంక్రమించే పద్ధతిసైనా నిలబెట్టాలనీ, లేదా తమ జీతభత్యాలను పెంచాలనీ ఈ గ్రామోద్యోగులు కోరుతున్నారు

వచ్చే ఎన్నికలకు, రెవెన్యూ వసూళ్ళకు సంబంధించిన పనిలోతాయిదా వేస్తూ సహాయ నిరాకరణ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్ర గ్రామోద్యోగులంతా పూనుకొంటారని యీ సంఘం ప్రకటించింది

నిన్నరాత్రి ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ, "పరిస్థితి అంతా ఇంకా పరిశీలనలోనే వున్నది గనుక గ్రామాధికారులు తమ విధులను నిర్వర్తించకపోవడం —అందులోనూ ఎన్నికలకు, శిస్తువసూళ్ళకు సంబంధించిన పనిని చేయకపోవడం జాతీయ వ్యతిరేకమని గుర్తించగలరని' ఆశిస్తున్నామని తెలిపింది

30 న మృతవీరుల సంస్మరణ

ఆంధ్రరాజధానిలో కార్యక్రమం

హైద్రాబాద్, జనవరి 28

జనవరి 30 వ తేదీ 11 గంటలకు దేశమంతటా జరిగే అమరవీరుల సంస్మరణ సందర్భంలో జంటనగరాలలో సరిగ్గా ఆ సమయానికి సైరన్ మోగుతుంది ఆ తరువాత సంస్మరణ ఆఖరిన చిహ్నంగా 11 గంటల 2 నిముషాలకు మళ్ళీ సైరన్ మోగుతుంది

శ్రీ నెహ్రూ కార్యక్రమం

మద్రాసు, జనవరి 29

ఫిబ్రవరి 6వ తేదీన ఇక్కడ జరిగే ఎన్నికల ప్రచార సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తారు ఆ తరువాత ఆయన తిరువనంతపురం వెడతారు

ఆంధ్రరాజధానినగరంలో అరుణపతాక జైత్రయాత్ర

నగరాన్ని ఆశ్చర్య సంభ్రమాలలో ముంచెత్తిన 2¼ మైళ్ళ పొడవు సైకిల్‌ర్యాలీ

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జనవరి 29

కమ్యూనిస్టు అభ్యర్థులను బలపరుస్తూ ఆంధ్రరాజధాని నగరంలో నేడు జరిగిన 2¼ మైళ్ళ పొడవుగల సైకిల్‌ర్యాలీ నగరాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది ఈసైకిలుర్యాలీలో కార్మికులు, సామాన్య ప్రజలేకాక డాక్టర్లు న్యాయవాదులు మున్నగు విద్యాధికులు సైతం పాల్గొన్నారు

శాసనసభ ముషీరాబాద్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎన్ సత్యనారాయణ రెడ్డిగారికే మీ వోటు అనే నినాదాలతో ఊరేగింపు ఎస్ జి వోల శాలనీ, సోమాజిగూడ, అమీర్‌పేట, తుమ్మలబస్తీ, కైరతాబాద్‌ల గుండాసాగి సెక్రటేరియట్‌కు ఎదురుగా ఉన్నస్థలంలో ముగిసింది 15 రోజుల క్రితం ఇదేవిధంగా కమ్యూనిస్టు అభ్యర్థులను బలపరుస్తూ సైకిల్ ర్యాలీ జరిగింది

నగరంలోని తమతమ ప్రాంతాల నుండి అనేక వూరేగింపులు ముందుగా సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న స్థలం వద్దకు చేరాయి ప్రధానంగా కార్పొరేషన్ కార్మికులు, ఆర్ టి సి బయలాజికల్, కెమికల్స్ అండ్ సర్వీస్ డి పి ఆర్ మిల్సు, జీవదాతిలస్మాత్ ఇంకా అనేక చిన్న చుద్ద పరిశ్రమలలోని కార్మికులు వూరేగింపులో ఉన్నారు ఊరేగింపునకు శ్రీయుతులు యం సాంబమూర్తి, అమ్‌లోక్‌రామ్, పి రామమోహనరావు, ఎమ్ సత్యన్నారాయణరెడ్డి అడ్వొకేట్, శ్రీ మిరాజ్ సూఫీగార్లు నాయకత్వం వహించారు ఈ సైకిలు వూరేగింపులో కొందరు న్యాయవాదులు, డాక్టర్లు కూడా పాల్గొనడం విశేషం

ఇంతపెద్ద సైకిల్ ర్యాలీ, ఇంత ఉత్సాహంతో జరపడం నగరంలో కొచ్చుతున్న ఎన్నికల కోలాహలాన్నే గాక కమ్యూనిస్టు అభ్యర్థులపట్ల నానాటికి వ్యక్తిమౌతున్న ప్రజాభిమానాన్ని కూడా తెలియజేస్తున్నది

మొదటి సైకిల్ ర్యాలీలో నే దాదాపు 10 వేలమంది పాల్గొన్నారని స్థానిక ఉర్దూ పత్రిక సియాసత్, ఇంగ్లీషు దినపత్రిక యిండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొన్నాయి మొదటి వూరేగింపు లిబర్టీ బిల్డింగ్స్ వద్ద ముందుకు సాగడానికి గంట్సారేపు పట్టింది ఇప్పుడు జరిగిన వూరేగింపు దానికంటే పెద్దది అంటే ఎంత బ్రహ్మాండంగా జరిగిందో వూహించుకోవచ్చు

హృద్రోగంవల్ల కమ్యూనిస్టు ప్రచారకుని హఠాన్మరణం

విజయవాడ, జనవరి 29

శ్రీ కొణకంచి రామారావుగారు కంకిపాడు గ్రామంలోని కొంతమంది కమ్యూనిస్టు కార్యకర్తలతో కలసి కంకిపాడు నియోజక వర్గంలోని రొయ్యూరు, మద్దూరు నిన్నపగలంతా తిరిగి కమ్యూనిస్టుఅభ్యర్థులకు ఓటుచేయమనిప్రచారంచేస సైకిల్ మీదకంకిపాడు వస్తూ ఉండగా కంకిపాడు చేరుకోగానే గుండెపోటు వచ్చింది డాక్టర్ కేశవమూర్తి ఎం బి బి ఎస్ గారి హాస్పిటల్ లో చేర్చగా చికిత్స జరిగింది అయినా శ్రీ రామారావు ~~గుండెపోటుతో~~ గుండె ఆగిపోవడంవల్ల రాత్రి 8 గంటలకు కన్నుమూశారు.

వీరికి తల్లీ, భార్య, ఒక ఎల్లవాడు ఉన్నారు 29 వ తేదీన విజయవాడలో దహన సంస్కారాలు జరిగాయి

కంకిపాడు నియోజకవర్గ ఎన్నికల కమిటీ, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు కమిటీల తరఫున శ్రీ రామారావుగారి మరణానికి విచారాన్ని వ్యక్తపరుస్తూ వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు

మరింత ఉధృతంగా గ్రామోద్యోగుల ఉద్యమం

ప్రదేశ్ సంఘాధ్యక్షుని ప్రకటన

హైద్రాబాద్, జనవరి 29

జమాబందీకి, ఎన్నికల కార్యక్రమానికి సహాయ నిరాకరణ చేయడంద్వారా తమ ఆందోళనను మరింత ఉధృత పరచ దలచామని ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కోరుమిల్లి వీరభద్రప్రభావుగారు నేడొక ప్రకటన చేశారు

పత్రికా విలేకరులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ, గ్రామోద్యోగుల ఆందోళనను జాతీయ వ్యతిరేకమని వర్ణించడం పూర్తిగా అన్యాయమని ఆయన అన్నారు ఈ ఆందోళన ఇంకా తీవ్రపరుస్తామని ఆయన అన్నారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో నూటికి 90 మంది గ్రామోద్యోగులు పాల్గొంటున్నారనీ, ఇప్పుడు నూటికి నూరు రు పాల్గొనేటట్లు చేస్తామనీ అన్నారు అందుకు తాను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్ని జిల్లాలు పర్యటించనున్నామని తెలియజేశారు

సోవియట్ సాంస్కృతిక సంబంధాల మంత్రి శ్రీ జి ఎ ఝుకోవ్ నాయకత్వాన భారత దేశంవచ్చిన ప్రతినిధి వర్గానికి భారత ప్రభుత్వం తరఫున హోంశాఖ మంత్రి శ్రీమతి వైలెట్ అల్వా పాలం విమానాశ్రయంలో స్వాగతం చెబుతున్న దృశ్యం

ఏమిటండీ అంతశ్రద్ధగా పారాయణం చేస్తున్నారు?

ఏం, చస్తాం? ఎన్నికలలో వాళ్ళ తాకిడికి తట్టుకునేందుకు ఏదో తంటాలు పడాలిగా!

గుంటూరు పొగాకు కంపెనీ గుమాస్తాలసమ్మె

గుంటూరు, జనవరి 27

గుంటూరు తూనుగుంట్ల వెంకట కృష్ణయ్య పొగాకు కంపెనీలోని గుమాస్తాలకు 1961 ఫిబ్రవరి 11 వ తారీకు నుండి అమలు పరచవలసిన కనీసవేతనాల చట్టాన్ని యింతవరకు అమలు పరచని కారణంగా టుబాకో ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు సమ్మె నోటీసు ఇచ్చారు ఈ దిగువ సుదహరించిన కోర్కెలకు మేనేజ్‌మెంటు వారు ఈ నెల 29 లోగా అంగీకరించని పక్షంలో సమ్మెకాస్తా ~~ఉన్నదని తెలిపారు~~

చట్ట ప్రకారం కనీస వేతనాన్ని అమలుపరచాలి లేబుటేజి ప్రకారం సం॥ 18 రు రా/- లు చొప్పున యింక్రిమెంటు ఇవ్వాలి 1959, 1960, 1961 సంవత్సరాలకు వేతనంమీద సెలవు ఇవ్వాలి 1961 సంవత్సరానికి ప్రతి గుమాస్తాకు రెండు సెలలు బోనస్ ఇవ్వాలి తొలగించినడ్రైవరు శ్రీ వనిమిరెడ్డి వెంకయ్యకు వేతనం యిచ్చి పనిలో పెట్టుకోవాలి 1962 నుండి పండుగ సెలవులు పదిరోజులు ఇవ్వాలి

రామేశ్వరంలో సభ

మల్కిపురం, జనవరి, 29

రాజోలు తాలూకా రామేశ్వరం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బహిరంగసభ శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షతను యీనెల 14 న జరిగింది 2500 మంది హాజరయ్యారు

సభలో రాజోలు నియోజక వర్గ శాసనసభ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తి, పార్లమెంటు అభ్యర్థి శ్రీ కాసేటి మోహనరావు, శాసనసభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు గార్లు మాట్లాడారు

సభానంతరం రామచంద్రపురం రాజు దళంచే "బొబ్బిలి యుద్ధం" బుర్రకథ చెప్పబడింది.

శ్రీ ప్లవనామసంవత్సరం
పుష్య బహుళ నవమి సా॥ 6-4
విశాఖ సాయంత్రం 3 18

విశాలాంధ్ర

వివేకభ్రష్ట సంపాతములు

కాంగోలో నానాటికీ క్షీణిస్తున్న పరిస్థితిని చర్చించేందుకు భద్రతా సంఘం వెంటనే సమావేశం కావాలని సోవియట్ ప్రభుత్వం కోరగా ఆ కోర్కెకు ప్రధాని అదౌలా అభ్యంతరం చెప్పినట్లు నేటి వార్తలు తెలియజేస్తున్నవి అదౌలా ప్రదర్శిస్తున్న ఈ వైఖరి అనాలోచితం, ఆత్మహత్యాకారం

కాంగోలోని ఇటీవలి పరిణామాలు, కాంగో సమైక్యతకు సర్వంసహాధికారానికి భంగకరంగా ఉన్నాయి ద్రోహి షాంబే వేర్పాటు ధోరణిని అంతంచేసి అతనికి సాయపడుతున్న విదేశీ కిరాయి సేనలను దేశంనుండి బహిష్కరించటం కాంగో ఏకీకరణకు మొదటి చర్య ఈ కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ నవంబరు 24 న భద్రతా సంఘం చేసిన తీర్మానం, రెండు నెలలు గడచినా, నేటికీ అమలు జరగలేదు

పైగా విదేశీ కిరాయి సైనికుల జాడ కనిపెట్టి, వారి సమస్య పరిష్కరించేందుకు మరొక నెల రోజులు వ్యవధి కావాలని షాంబే బారాసను కోరినటు కూడా నేడు తెలుస్తున్నది ఈ కోర్కె కొలయాపనికై ఒక ఎత్తుగడ అని షాంబే నిజస్వరూపం తెలిసినవారికి వేరే చెప్పనక్కరలేదు

కాంగో సమైక్యతకు ఆహర్నిశలు చిత్తశుద్ధితో కృషి చేసిన గిజెంగాను గృహ నిర్బంధంలో ఉంచి, విదేశీ కిరాయి సైనికుల బహిష్కరణకు వ్యవధికావాలనే సాకుతో తనబలాన్ని పెంపుచేసుకుంటున్న షాంబే పట్ల మెతకతనం ప్రదర్శిస్తూ, అఖరు క్షణంలోనైనా కాంగో పరిస్థితిని బాగుచేద్దామని సోవియట్ ప్రభుత్వం చేస్తున్న కృషికి అభ్యంతరం చెబుతూ ప్రధాని అదౌలా అత్యంత ప్రమాదకర మార్గాన్ని అనుసరిస్తున్నాడు తన నిజమైన మిత్రులనుండి దూరమై సరికొత్త మిత్రుల మోసపు మాటలకు లోనౌతున్నాడు

కాటంగాలో విదేశీ కిరాయి సైనికులు షాంబేకు ప్రత్యక్షంగా సాయంచేస్తున్న సంగతి జగమెరిగిన నిత్యం, ఉత్తర రొడీషియా నుండి వెలెన్స్కి బాహాటంగా షాంబేకు ఆయుధాలు మందుగుండు సరవరాచేస్తున్నాడు ఈ అంశాన్ని అనుమానించి రొడీషియా లో బారాస పరిశీలకులను ప్రవేశించనివ్వాలని బారాస కార్యదర్శి యూథాంట్ కోరగా అందుకు వెలెన్స్కి అభ్యంతరం చెప్పాడు

కాటంగాలోని తమ గుత్తకంపెనీల ఆధిపత్యం యథావిధిగా కొనసాగేందుకు వీలుగా కాంగోను ఫెడరల్ రాజ్యంగా రూపొందించాలని బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు కుట్ర పన్నుతున్నారు షాంబేను బాహాటంగా బలపరిచే బ్రిటన్వైఖరిని మొదట్లో అంతగా ఆమోదించని అమెరికా ఈనాడు తన వ్యతిరేకతను మానుకున్నది బ్రిటన్ ఒత్తిడికి అమెరికా లొంగి ఈ వుభయుల ఒత్తిడికి బారాస కార్యదర్శి యూథాంట్ లొంగిపోయి షాంబే పట్ల ఒక నెల రోజులక్రితం కనబరచిన కొద్దిపాటి కరుకుతనాన్నికూడా విసర్జించారు

షాంబేతో బారాస అధికారులు భారతీయ ప్రతినిధులు బాహాటంగా విందులారగించి మైత్రిని పెంపుచేసుకుంటున్నారు ఈ అన్ని దుష్టశక్తుల ప్రభావానికి అదౌలా లోనైనట్లు ఎంచవలసి వస్తుంది

కాంగో ప్రజలకు చాతికి ఇది మహద్రోహం అమర వీరుడు లుముంబా స్మృతికిది అపచారం అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఇదొక గొప్పకుట్ర

కిరాయి సైనికులు లెక్కడున్నారో తెలుసుకునేందుకు షాంబేకు నెల రోజులు గడువు అవసరమా?

అసలా కిరాయి సైనికులు లేకపోతే షాంబేయేలేడు కదా! అమెరికన్, బెల్జియం బ్రిటిష్ గుత్తపెట్టుబడి దారుల ఆధిపత్యంలో ఉన్న యూనియన్ మినరీ కంపెనీనుంచి నెలకు కొన్ని లక్షల డాలర్లు లంచం పుచ్చుకొంటూ, వారాడమన్న నాటకమల్లా ఆడుతున్న షాంబే, నేటికి బారాస దృష్టిలో గౌరవనీయుడైనాడా?

షాంబే భస్మాసుర హస్తం ఫలితంగానే లుముంబా హంతకులు మరణించారు తిరిగి ఈ నాడు అదౌలా యూథాంటులను అదేవిధంగా తన భస్మాసుర హస్తానికి గురిచేయాలని బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదుల అండతో షాంబే యత్నిస్తున్నాడు

తన మిత్రులెవరో శత్రులెవరో ఖచ్చితంగా తెలుసుకోక మిత్రులను దూరం చేసుకొని శత్రువుల మాయమాటలకు లోనుకావడంవంటి అవివేకం మరొకటి లేదు ప్రధాని అదౌలా ప్రస్తుతం ఈ అవివేకానికి గురవుతున్నాడు ఆకాశంనుంచి శంభుని శిరంబందుండి 'అన్నసామెతగా వివేకభ్రష్టత్వం ఒకసారి పొందిన తర్వాత ఇక ఆ వ్యక్తి పతనాన్ని ఎవ్వరూ ఆపలేరు

అఖరు క్షణంలోనైనా అదౌలా యూథాంట్‌లు తమ తప్పుదాన్ని గుర్తిస్తే తమ భవిష్యత్తును తాము అధిపత్యం వహిస్తున్న దేశం, సంస్థల భవిష్యత్తు కాపాడుకోగలుగుతారు

'ఉపాధ్యాయులందరూ కొత్తజీతాలు కోరుకోండి'

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 29

"వచ్చే మంత్రిమండలి సమావేశం (ఫిబ్రవరి 12)లో సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు, సుహృద్భావ వాతావరణం కలిగించేందుకు వీలుగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా నూతన వేతనాలను వెంటనే కోరుకొని, అప్షన్ పత్రాలను పంపవలసిందిగా" ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ విజ్ఞప్తి చేస్తున్నది

ఈ సమావేశం నిన్న విజయవాడలో శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది సమావేశంలో ఈ క్రింది తీర్మానాన్ని ఆమోదించారు

"మూలవేతనంతో కరువుభత్యాన్ని కలపడానికి మరల ఆమోదం తెలిపాం అయితే జి ఓ నం 426/15-11-61ని సవరించడం ద్వారా ఎక్కువ సర్వీసు గలిగి వారికి మరికొంత అధిక సౌకర్యం కలుగజేయాలని, మొత్తం డి ఎ సు వేతనంతో కలపాలని మరమ్మతు, ఇతర ఉపాధ్యాయ సంఘాలూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశాయి న్యాయమైన వారి ఈ కోరికను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, 27-1-62 న జరుగు మంత్రివర్గ సమావేశంలో అంగీకరించి కనీసం రు 5 లకు తక్కువ లేకుండ అదనపు సౌకర్యం కలుగజేసూ ప్రకటనచేస్తారని గంపెడాశతో ఎదురు చూస్తున్న ఉద్యోగులకు, ఈ సమస్య రాబోయే మంత్రివర్గ సమావేశానికి (12-2-62) వాయిదా పడిందనే వార్త తీవ్రమైన ఆశాభంగం కలిగించింది అనే కారణాల వలన అతి ప్రధానమైన ఈ సమస్య వాయిదా వేయటం ఉద్యోగుల్లోనిరాశ, నిస్పృహలు కలుగజేసే ప్రమాదం తోడ్పడుతుందేగాని, సద్భావ వాతావరణ మేర్పడేందుకు తావివ్వదని ఈ కౌన్సిల్ గాఢంగా అభిప్రాయపడుతోంది హుందాతనంగా, వుదారంగా వ్యవహరించవలసిన సమయంలో ప్రభుత్వం ఇటువంటి చర్య తీసుకోవటం సమంగా లేదని భావిస్తూ, ఫిబ్రవరి 12 వ తేదీ సమావేశంలోనైనా ఈ సమస్యను సానుభూతితో ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిద్దాం

మరోక్కసారి నూటికి నూరు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చేందుకే మండల ఉపాధ్యాయులు నూతన వేతనాలను కోరుకోవడం ఆవశ్యకమని విజ్ఞప్తి చేశాం మహజరుల ద్వారా, తీర్మానాల ద్వారా, రాయబారాల ద్వారా అనగా కొంతకాలకు సెలవేరించేగాని, సమస్య వాయిదాపడింది వచ్చే మంత్రిమండలి సమావేశంలో సమస్యనుసానుకూలంగా పరిష్కరించేందుకు సుహృద్భావవాతావరణం కలిగించేందుకు వీలుగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులంతా నూతన వేతనాలను వెంటనే కోరుకొని, అప్షన్ పత్రాలను పంపవలసిందిగా యీ కౌన్సిల్ విజ్ఞప్తి చేస్తోంది

నూతన వేతనాలు జి ఓ యింతవరకు తన్నిపాఠశాలలకు బట్వాడాకాలేదు చాల సమితులకుగూడ రాలేదని తెలుస్తోంది అందువల్ల ఉపాధ్యాయులు అంగీకరిస్తూ క్రొత్తవేతనాలను కోరుకోలేకపోయి భువన్నారు ప్రభుత్వం ఈ పరిస్థితిని గమనించి మార్చి 15 వరకు గడువును పొడగించాలని, అన్నమ్మకాళ్ళకు ప్రభుత్వం వెంటనే జి ఓ కాపీలు అందజేసేందుకు పూనుకోవాలని కోరుతున్నాం ఈ పరిస్థితుల దృష్ట్యా గడువులోపల కోరుకొనే ఎడల పాతవేతనాలే అమలులో ఉంటాయనే ఇటీవలి జి ఓ ఉద్యోగులకు కష్టం కలిగిస్తుంది కాబట్టి దానిని అమలు జరుగకుండా ఆపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం"

కొత్త స్కేళ్ళను ఆమోదించండి

శాసనమండలి ఉపాధ్యాయ సభ్యుల ప్రకటన

హైద్రాబాదు, జనవరి 28

ఈ నెలాఖరు వరకు వున్న గడువులోగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరూ కొత్త వేతన స్కేళ్ళను ఆమోదించుకుంటూ ప్రభుత్వానికి తెలియజేయడానికి వెనుదీయ వద్దని, కొత్త స్కేళ్ళు ఆమోదించి తదనుగుణమైన న్యాయమైన కోర్కెలను వదులుకున్నట్లు కాదని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు శ్రీయుతులు బి పి రాఘవాచారి, శ్రీ కె బి నారాయణరెడ్డి, శ్రీ శింగరాజు రామకృష్ణయ్య, శ్రీ పి శ్రీరామమూర్తిగార్లు నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు 27వ తేదీ మంత్రివర్గం ఎస్ జీ వోల వేతనాల సమస్యను తిరిగి ఫిబ్రవరి 12 వ తేదీకి వాయిదా వేయడం చాలా శోచనీయమనీ, ఈ సమస్యపై ఉద్యోగులలో ఎంత అసంతృప్తి ఉన్నదో ప్రభుత్వం గమనించడంలేదనీ వీరు తెలియజేశారు

అధిక ధరల ఎలవెన్సులో కొంత భాగాన్ని మూలవేతనంతో కలిపివేసే పథకంగా టీచర్లలోని అన్ని తరగతుల వారికి కొంత అదనపు సహాయం ఇవ్వాలనిరోరుతూ 10 వేల మంది ఉపాధ్యాయుల సంతకాలతో ఒక మహజరును ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ కట్టూరి రామారావుగార్లకు ఉపాధ్యాయ ప్రతినిధివర్గంవారు సమర్పించారు

సవరించిన వేతనాల స్కేళ్ళగురించి అనేక ప్రాంతాలలో ఉన్న ఉపాధ్యాయులకు ఇంతవరకు తెలియజేయలేదనీ, ముఖ్యంగా జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితులలోని వారికి తెలియచేయలేదనీ అందుచేత ఈ స్కేళ్ళగురించి ఆమోదం తెలియజేసే గడువును మరొక నెల వరకు పొడిగించాలనీ అన్నారు

కాంగ్రెస్ పాలనలో

సబ్సిడీ బాబుల భాగోతం

ఈ సబ్సిడీ బాబుల విషయంలో ప్రభుత్వాధికారులు ఎలా ప్రవర్తిస్తుంటారో గ్రామీణ రైతాంగానికి తెలిసిన విషయం

బావి త్రవ్వటానికి సబ్సిడీ పుచ్చుకొని భోంచేసుకుటం, అదికరకే వున్న బావిని సబ్సిడీతో బట్టించామని చెప్పి ఆ సబ్సిడీ మరో విధంగా ఖర్చు చేసుకోవటం, సబ్సిడీతో బావి త్రవ్వటం ప్రారంభించి, ఇంకా డబ్బు కావాల్సి వచ్చేసరికి పెట్టుబడిపెట్టే స్తోమత లేక అలా వదిలివేయటం, త్రవ్వుతుండగా రాయితగిలి త్రవ్వటం అసాధ్యం కావటం లేక నీరుపడకపోవటం, ఇవన్నీ అందరికీ చిర పరిచితమైన విషయాలు

సబ్సిడీలు యిచ్చిపుచ్చుకోవడంలో అధికారులు ఎలా ప్రవర్తిస్తున్నారో, పబ్లిక్ అకౌంట్సు కమిటీ వ్యాఖ్యలు ఆరవరిపోర్టులో ఇలా వ్యాఖ్యానించారు

'అప్పులివ్వటమూ, వాటిని సబ్సిడీగా మార్చటం, అప్పుల వసూళ్ళలో అనేక అవకతవకలు విషయాలు మాదృష్టికి వచ్చాయి కిట్టెరుకుగాని, రెవెన్యూ బోర్డుకుగాని, బోర్డు సభ్యులకుగాని ఈ స్కీము అమలు పరచే విషయమై కంట్రోలు లేకుండా పోయింది బావి త్రవ్వడం ఎప్పుడు ప్రారంభించారు, ఎప్పుడు పూర్తి చేస్తారు ఎంత ఖర్చు అయింది, ఖర్చు గణీదులు, ఏముఖ్య వివరాలుకూడ కిట్టెరాఫీసు రికార్డులలేవు

ఒక జిల్లాలో గల్పళ్ళ గీడు జీపులకు సంబంధించిన పైల్సు మాయమైపోయాయి రెవిన్యూబోర్డు ఆఫీసులో అసలు ఎంత, వడ్డీ ఎంత వసూలు కావాల్సివుంది అంటే వివరాలు లేవు

"అసలు ఈ స్కీము 1947-48 లో ప్రారంభమైంది. బావి త్రవ్వటానికి ప్రభుత్వం అప్పు ఇచ్చేటట్లు, బావి త్రవ్వడం పూర్తి అయిన తర్వాత అయిన ఖర్చులో సగం డబ్బు, లేక రు 750లు సబ్సిడీగా మార్చేటట్లు ఈ పథకం రూపొందించబడింది"

"అధికారాహంకారోన్మత్తతతో సంతోషకరమైన ఈ స్కీము ప్రారంభించబడిది కాబట్టి బావి పూర్తి అయిన మొదటి మూడు సంవత్సరాల్లో అధికారాహంకారోన్మత్తతతో చేయాలనే నిబంధన లేనేలేదు

"కృష్ణా, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలలో బావుల త్రవ్వడం పూర్తి కాకముందే అప్పులో సగభాగం సబ్సిడీగా మార్చి వేశారు

ఇలాంటి లోపాలన్నీ సరిదిద్దాలని కిట్టెరుకు, రెవెన్యూ బోర్డు సమాధానాన్ని సరిగా సేకరించుకోవాలని పబ్లిక్ అకౌంట్సు కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది

మరో లక్ష రూపాయలు గోతిపాలు

గ్రామీణ మంచినీటి సరఫరా పథకం క్రింద పలువోట్ల 40 బావులు త్రవ్వితే, ఒక్కదానినుంచికూడా త్రాగటానికి ఒక్క నీటిచుక్కకూడా లభ్యంకాలేదు దీనికి 91 వేల రూపాయల ఖర్చు చేశారు

ఈ ఖర్చు అంతా దండుగ అయిపోయిందని తేల్చేశారు ఎందుకని అడిగితే, త్రవ్వుతుండగా రాయితగిలిందని, ఒక వేళ నీళ్ళు పడినా అవి త్రాగే నీళ్ళు కాదని, సెలకి నేల కావటంవల, త్రవ్విన ఫలితం లేకపోయిందని, ఎంత లోతుత్రవ్వినా నీళ్ళే పడలేదని జవాబిచ్చారు

అంతపురం జిల్లా హిందూపూర్ తాలూకాలో 15 వేల రూపాయల అంచనాతో బావి త్రవ్వమని మంజూరుచేసి 11 వేలు ఖర్చుచేసి, త్రాగటానికి పనికిరాని నీళ్ళు వచ్చాయని వదిలిపెట్టేశారు గుంటూరుజిల్లా గంగిరెడ్డిపల్లిలో 8 వేలు, పశ్చిమగోదావరిజిల్లా భూపాలపట్నంలో ఆరువేలు ఖర్చుపెట్టి అసలు నీళ్లేపడలేదు ఇవి కొన్ని మచ్చుతునకలు కాంగ్రెసువారి పాలన మజా ఏమిటో భూమాతకు కూడా తెలిసి పుండాలి అందుచేతనే నీటిబొట్టుకూడా విడవలేదు

ఎక్కడైతే మంచినీళ్ళు దొరకవో అలాంటిచోట్ల ప్రజలకు నీళ్ళు ఇవ్వటానికి ఈఎథకం తెలిపెట్టారు అలాంటి చోట్ల ఎక్కడ నీళ్ళుపడటానికి అవకాశముందో ముందు పరిశీలనచేసి, ఆతర్వాత బావులు త్రవ్వుతారని మీరూ నేనూ అనుకొంటాం

కాని మీరూ నేనూ అనుకొన్నట్లు ప్రభుత్వంకూడా అనుకుంటే కాంగ్రెస్ గోప్పేముంది? అందుచేత పరిశీలన లేకుండానే తెరుగా బావులు త్రవ్వటం ప్రారంభించేశారు ఈతుగ్గక పనిబిల్లలక్షరూపాయలు మట్టిపాలైంది

బావి త్రవ్వేముందు ట్రయల్ పిట్స్ త్రవ్వి ఆతర్వాత పని ప్రారంభిస్తే ఈ దండుగ అయ్యేదికాదని పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీ తీవ్రంగా విమర్శించింది

రెండువేల రూపాయలతో బావి త్రవ్వమంటే 11 వేలు ఖర్చుచేసి నీళ్ళు పడలేదని చెప్పే ప్రభుత్వం బాధ్యతా యుత ప్రభుత్వమా, గుడ్డిదర్బార్ ప్రభుత్వమా మీరే చెప్పండి

స్వగ్రామంలో కవిరాజు వర్ధంతి

అంగలూరు, జనవరి 29

కవిరాజు శ్రీత్రిపురనేని రామస్వామి గారి 20 వర్ధంతి ఆదివారం స్వగ్రామమైన కృష్ణాజిల్లా అంగలూరులో ఈ నెల 17 వ తేదీన జరిగింది

కవిరాజు చిత్రపటం బ్యాండు వాయిద్యాలతో ఊరేగించబడింది

రాత్రికి జరిగిన బహిరంగసభకు గుడివాడ అక్కినేని కళాశాలాధ్యక్షులు శ్రీ యర్రోజు మాధవాచార్యులు గారు అధ్యక్షతవహించారు శ్రీకొడాలి ఉమామహేశ్వరరావు, తాను కవిరాజుపై వ్రాసిన గేయం వినిపించారు తెలుగు లెక్చరర్ శ్రీ నూతులపాటి రాఘవరావు, కాకాని రసింహారావు, సంస్కృతి లెక్చరర్ శ్రీ నూరపనేని వేణుగోపాలరావు, శ్రీ ఆకెపూడి రాఘవేంద్రరావు, డా త్రిపురనేని గార్లు సభలో ప్రసంగించారు

వీడుకోలు!

ఎవరోయీ ఎవరోయీ
ఎవ్వరోయి మీరంతా!
ఏమిటోయి మీవంతా!
ఎందు కిచట యీ సంతా!
పల్లెటూళ్ళ పాలించే
పాశెగాండ్రు భూస్వాములు
బ్రతకలేని బడిపంతులు
బస్ ఓనర్ కంట్రాక్టర్
మిస్ ఎక్సూ మీరంతా
ఎందులకిట పడిగాపులు?
ఏ దేవతకీ కొలుపులు!

ఇప్పట్లో అప్పగారు
ఎవ్వరికీ కనిపించరు
ఏకాంతపు గదిలోపల
చీకాకులు మరిచి గాఢ
విశ్రాంతిని బొందినారు
చిత్త శాంతి కోసరమై
చిత్తుగ పడిపోయినారు
మత్తు వదిలి లేచేందుకు
మరో రోజు కావచ్చును
వెళ్ళిపొండు! రేపుదయం
మళ్ళీ దర్శించుకొనుడు!

ఏమిటి మీ గలభా యీ
జామున దొరగారు మీకు
దర్శన మివ్వడము కల్ల
దయచేయుం డంటూంటే
చొప్పదంటు ప్రశ్నలతో
చంపేస్తా రెందుకంట!
నియోజకవర్గంలో
అయోమయం దూడలేక
అడ్డమయిన బడుద్ధాయి
కడ్డంబడి మ్రొక్క లేక
అధ్వాన్నపు కొంపల్లో
అహర్నిశలు తిరిగి తిరిగి
నిలువెల్లా కృంగిపోయి
తల ప్రాణం తోకకొచ్చి
విశ్రాంతికి అయ్యగారు
విచ్చేశారో లేదో!
యమదూతల్లా యిచటికి
యేమ్ముని గిందని వస్తారి?
ఆఫీసుకు వెళ్ళాలా?
అక్కడేమి వున్నాదని!
ఫైళ్ళన్నీ క్యాంపు క్లార్కు
వూళ్ళకు లాక్కెళ్లినాడు
ఆఫీసే జీవునెక్కి
వాహ్యాళికి వెడలినాది!
స్టాఫంతా ఓటుకొరకు
సతమతమై ఘస్తూంకే
మిముజూచే దివరచ్చట!
మిముబ్రోచే దెవ్వరంట!
అయినా యీ ఓట్లువచ్చి
అన్యాయం బలుస్తోంది!
ఓటిచ్చే ప్రతి ఒకడూ
కోటి వరాలడుగుతాడు!
ఎల్లయ్యా వుల్లయ్యా
ఎవడెవడో ఏంపాడో!

అందరికీ ఎఫారసులు
అందరికీ వుద్యోగాల్
ఉద్యోగంతో కెంబడి
ఒకేమెయిన ప్రమోషన్లు
తలచుకున్న తావుకే
తప్పనిసరి ట్రాన్సఫర్లు
బస్సురూట్లు కంట్రాక్టులు
పర్మిట్లుల పందేరం
స్కూళ్ళు రోడ్లు హాస్పటళ్ళు
ఇళ్ళు గుళ్ళు గోపురాలు
లక్షలు లక్షలు ఖర్చులు
రక్షించుమురా తండ్రీ
పగవానిక్కూడా యీ
పాడు ఎలెక్షన్లువద్దు!
ఏంకాలం! ఎంకాలం
ఎంపోయ్యే కాలమంట!
నారిగాణ్ణి నారయ్యని
దీరగించి ఎలవాలట!
సత్తిపల్ల సత్తెమ్మయి
నెత్తి కెక్కి కులుకుతోంది!
తలమానన ప్రతి వెధవా
తలయెత్తుక అరుగుతాడు!
ప్రశ్నలపై ప్రశ్నలతో
ప్రాణాలను తోడుతాడు!
అష్టగ్రహ కూటమిని
ధిక్కరించి కాంగ్రెసు
అభ్యర్థుల తలలపైన
అధిష్ఠించి నట్లున్నది!
అదుగో మీ అల్లరితో
అప్పగారు లేచినారు
మీ మధ్యన నా నెత్తికి
మిత్తి యెక్కినాదండీ!
వెళ్ళొస్తా మీ ప్రార్థన
వివరిస్తా దొరగారికి

♦ ♦ ♦

అయిపోయిందరడీ మీ
అభ్యర్థన ప్రభువుగారి
చెవికెక్కేటట్లు లేదు!
చెప్పాగా! అంతేమరి!
ఈ పూటకు కొల్వుమాని
ఇండ్లకు దయసేయవచ్చు

—శ్రీగజ్జల మల్లారెడ్డి

జయ్యారం కమ్యూనిస్టు కార్యకర్తల సభ

జయ్యారం, జనవరి 26

మానుకోట తాలూకా చిల్లంచర్ల నియోజకవర్గం జయ్యారం కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం ఈనెల 23 వ తేదీ శ్రీ దొడ్డాజగ్గయ్యగారి అధ్యక్షతన జరిగింది 70 మంది సమావేశానికి హాజరైనారు నియోజకవర్గం అధ్యక్షుడు శ్రీ కొండపల్లి గోపాలరావుగారు ఎన్నికల కార్యక్రమాన్ని గూర్చి రిపోర్టు ఇచ్చారు. తాలూకాలో కాంగ్రెసువారు చేస్తున్న గూండాయిజాన్ని ఖండించారు ఎన్నికల సభకి విజ్ఞప్తిచేయగా రు 60 లు వాగ్దానం చేశారు

శ్రీ నంబూద్రిపాద్ పర్యటన

30 వ తేదీ సాయంత్రం నంబూద్రిపాడ్‌గారు తెనాలిలో ఉపన్యసిస్తారు రాష్ట్ర వైజ్ఞానికదళ ప్రదర్శనలు ఉంటాయి

జనవరి 31 బుధవారం సాయంత్రం 4-30 గంటలకు

(లోగడ ప్రకటించినట్లు 6 గంటలకు కాదు)

కొత్తగూడెంలో బహిరంగసభ

అదేరాత్రి 8-30 గంటలకు ఖమ్మంలో

'బోగంకుంటవద్ద బహిరంగసభ

ఖమ్మంసభలో రాష్ట్ర ప్రజానాట్యమండలివారిచే వైజ్ఞానిక ప్రదర్శనా లుంటాయి

ఖమ్మంపట్టణ కమ్యూనిస్టుకమిటీవారు యీ సందర్భంలో బోగంకుంట సభాస్థలిలో అమరవీరుడు కామ్రేడ్ అజయ్ కుమార్‌మోహన్ పేరుతో 50వేల మంది ప్రజలు కూర్చునే కూర్చునేట్లుగా అజయ్‌నగర్ ను నిర్మిస్తున్నారు నంబూద్రిపాద్ ఖమ్మం వస్తున్నారని తెలియగానే జిల్లా ప్రజలు ఉత్తేజితులయ్యారు ఇప్పటికే ఈ ఖమ్మం బహిరంగసభకు 150 గ్రామాలలో ప్రచారం జరిగింది

ప్రజలకు శ్రీసుందరయ్య విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 29

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుందరయ్యగారు ప్రజలకు ఈ దిగువ విధంగా విజ్ఞప్తి చేసున్నారు

"ఎన్నికల కార్యక్రమం సందర్భంలో బహిరంగ సభలలో మాట్లాడి, పార్టీ విధానాలను వివరించడానికి పోతున్నప్పుడు ఊరి బయటకివచ్చి ఊరేగింపు తీయడము, గ్రామ పెద్దలను, ప్రజలను సమీకరించడం, అది మర్యాద అనేభావంతో కార్యకర్తలు కూడా వారికంటే పోవడమేగాక ప్రోత్సహించనూ కూడా ఉన్నారు దీనివలన శ్రమఎక్కువయి బహిరంగ సభలలోమాట్లాడడానికి కూడ ఓపికలేక పోతూఉంది అంగీకరించిన బహిరంగ సభలేగాక మధ్య వచ్చే గ్రామాలలో కూడ జండా ప్రతిష్టాపనపేరుతోనో లేక 5 నిమిషాలు మాట్లాడితే చాలునన పేరుతోనో ఆపుతున్నారు 5 నిమిషాలలో పార్టీ విధానాలను వివరించడము సాధ్యం కాదు అలా ముఖము కనబడకపోవడము ప్రజలను గాయపరిచినదవుతుంది కూడా కాదు పైగా ఇప్పటికే నాకు కిక్కలేని 4 లేక 5 బహిరంగ సభలకు అంగీకరించిన పిదప, అకస్మాత్తుగా ఎటువంటి కార్యక్రమాన్ని చేసినా అది నేటి నా ఆరోగ్యపరిస్థితికి మించినదని అందుచే పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రజలకు నాబిన్నపు దయచేసి ఊరి బయట ఊరేగింపులు, గ్రామాలలో ఊరేగింపులు, దారిమధ్య ఆపి జండా ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలు చేయకుండ విజ్ఞప్తి చేస్తున్నాను"

మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికలకమిటీ ఏర్పాటు

మహబూబ్‌నగర్, జనవరి 27

మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టు ఎన్నికల కమిటీ యీ క్రింది వారితో ఏర్పాటైంది

శ్రీ కె లక్ష్మణాచారి (కన్వీనర్), శ్రీయుతులు కె రాధాకృష్ణరావు, ఎం లింగారెడ్డి, డి కిష్టన్న, బి గోవిందయ్య, లాల్ మహమ్మద్, సంతరావు (సభ్యులు)

ఎన్నికల ఆఫీసు నాగర్ కర్నూలులో ఉండాలని నిశ్చయించారు టెలిఫోన్ కూడ ఏర్పాటు చేశారు

కరుగోరుమిల్లి బహిరంగసభ

ఆచంట, జనవరి 17

ఆచంటబ్లాక్ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన నరసాపురం తాలూకా కరుగోరుమిల్లిలో శ్రీ పరిచేటి సత్యనారాయణగారి అధ్యక్షతను మొన్న బహిరంగసభ జరిగింది సభలో బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ సెక్కంటి నరసింహారావు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు, వెనుగొండ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కరికా సత్యనారాయణగార్లు మాట్లాడారు

సభలు - సమావేశాలు

విశాఖజిల్లా పాయకారావుపేట నియోజకవర్గంలోని క్రొత్తపల్లి గ్రామంలో 1 2 62 రాత్రి 7½ గం॥ బహిరంగసభ జరుగుతుంది

అధ్యక్షులు శ్రీయం బి భద్రంగారు ఉపన్యాసకులు శ్రీ చంద్ర రాజేశ్వరరావు, గెడ్డం సన్యాసిరావు (సర్వోదయ నాయకులు), శ్రీ జి బి కె తుల్జారావు, శ్రీ మండే ఎచ్చన్నగార్లు.

* * *

మార్టూరు నియోజకవర్గ కమ్యూనిస్టు ఎన్నికల కమిటీ సమావేశం రసూలుపేట పార్టీ ఆఫీసులో ఫిబ్రవరి 1 వ తేదీన జరుగుతుంది

ఆగిరిపల్లిలో 5 వేల మందితో సభ

ఆగిరిపల్లి, జనవరి 27

కృష్ణాజిల్లా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో కమ్యూనిస్టు ఎన్నికల ప్రచార సందర్భంలో ఏర్పాటుచేసిన బహిరంగసభకు పలు గ్రామాలనుండి జట్టు వాయిద్యాలతో, ఎడ్లబండ్లతో ఐదువేలమంది ప్రజలు హాజరయ్యారు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ దాసరి నాగభూషణరావుగారు అధ్యక్షత వహించారు

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు ఉపన్యసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కోటీశ్వరులకు, భూస్వాములకు లాభాలు చేకూర్చేయంత్రంగా తయారైందన్నారు దేశంలో సంపద పెరిగి పట్టణాలలో అదనంగా కోటీశ్వరుల చేతుల్లోకి పోతున్నదనుకుంటే పేదవారు యింకా నిరుపేద లవుతున్నారని తెలియజేశారు

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించడంద్వారా దమాకీయంగా మార్పు తీసుకొని రమలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

పమ్మట పార్లమెంటు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొడిదూరు ప్రసాదరావుగారు ఉపన్యసిస్తూ, మంత్రిబిరుదు ప్రభుత్వాన్ని వెళ్ళగొట్టి, జాతీయ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామనీ సమస్యలు తీరలేదనీ, పైపెచ్చు జాతీయ ప్రభుత్వంతోనే అనేక పోరాటాలు సాగించి అనేక హక్కులు సాధించుకోవలసి వచ్చిందనీ తెలిపారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధాంగ అనుసరించినా అది కోటీశ్వరులకు, తాతా-బిర్లాలకు అనుకూలంగా వుండేట్టుగ చూస్తూందన్నారు

భూస్వాములకు రక్షణ యిచ్చి అనేక పద్ధతుల్లో ప్రజాధనాన్ని వారికి ముట్టజెప్పుతుం దన్నారు

తర్వాత తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పాతూరి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ కాంగ్రెసు ఘోసన భర్యాదు ఈ పదేళ్ల కాలంలో లీగప్రజల తిరుగుబాటు ఏమీ చేయలేదన్నారు వర్గబలంతోను, కులతత్వంతోను, తిరుగుబాటు, నూటికి తాలూకాల్లోని మెజారిటీ సాధనా ప్రయోజనాలు మాత్రం కాపాడారని చెప్పారు సమితి అధ్యక్షుడుగా ఈయన ఎలా ప్రజాస్వామికేతర విధానాలు అవలంబించిందీ వివరించారు అర్హత పంపకాలలోను, బదిలీలకు స్వతంత్రంగాను ఆయన అవలంబించిన వైఖరిని ఖండించారు

సభాధ్యక్షుని ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ప్రజానాట్యమండలి "ప్రసాద్ కళాకారు" "అమర యోధుడు" బుర్రకథను ఆతీవ్రాత్మకంగా చెప్పారు

ఈ దరిలో

ఈనెల

బర్మాలో వడ్డీ వ్యాపార నిరోధం

నెలకు నూటికి రూ. 30 పుచ్చుకొనే దోపిడీ నశింపుకు ప్రభుత్వ బిల్లు

రంగూన, జనవరి 28

"మనిషిని నిలువునా పీల్చి ఎప్పచేసే వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాలనుండి రుణగ్రస్తులను విముక్తి" చేయడానికి వచ్చే నెలలో బర్మా పార్లమెంటులో రుణ విమోచన బిల్లును ప్రవేశపెడతామని ప్రధాని యూనూ నిన్న ప్రకటించారు

బర్మాలో వడ్డీరేటు నెలకు నూటికి దాదాపు ముప్పైరూపాయల వరకు ఉంది ఈ బిల్లువల్ల వ్యవసాయదారులు, ప్రభుత్వోద్యోగులు, చిన్న వ్యాపారులు, బజార్లవెంట తిరిగి అమ్ముకొనేవారు లాభపడగలరని ప్రధాని యూనూ చెప్పారు

ఈ బిల్లుప్రకారం కొంత మొత్తాన్ని చెల్లించినతర్వాత ఆ రుణగ్రస్తుడు మొత్తం రుణాన్ని చెల్లించి లేదా పరిగణింపబడుతుంది ఎంత అప్పుకు ఎంత చెల్లుపెడితే రుణమంతా తీరిట్లు పరిగణిస్తారో బిల్లులో వివరిస్తారు

బర్మా యూనియన్ పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ ప్రధాని యూనూ యీ విషయం వెల్లడించారు ఇటీవలనే ఈ పార్టీ అధ్యక్షపదవిని యూనూ వదులుకొన్నారు

'దీన్ని తాను ఊరుకోలేను నిలువునా చేతులు ముడుచుకు చూస్తూ దోపిడీచేసే ఈ వడ్డీవ్యాపారుల బారి నుండి వీరందరినీ విముక్తిచేస్తే వారి ఆదాయం మాడు రెట్లు పెరుగుతుంది అన్నారు

అంతేగాక వ్యవసాయదార్లకు ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ అప్పులనుకూడా గడ్డుపడుతామని యూనూ వెల్లడించారు ఈ మొత్తం 10 కోట్ల రూపాయల వరకు వుంటుందన్నారు అయితే వ్యవసాయ బ్యాంకు యిచ్చిన అప్పులను ఇందులోనుండి మినహాయిస్తామన్నారు

వ్యవసాయదారులు సెప్టెంబరు ఆఖరుకు ఇవ్వతేలిన భూమి శిస్తు బకాయిలనుకూడా గడ్డు చేస్తామన్నారు చిన్న వ్యాపారులకు స్టేట్ కమ్మర్షియల్ బ్యాంకుద్వారా అప్పులిప్పించే ఏర్పాట్లు చేశామని ప్రకటించారు

జనవరి 30 న మృతవీరుల సంస్మరణ

న్యూఢిల్లీ, జనవరి 28

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తమ ప్రాణాలను బలిదానం చేసిన మృతవీరుల సంస్మరణార్థం దేశమంతటా జనవరి30 ఉదయం 11 గంటలకు రెండు నిమిషాల కాలం మౌనం పాటించబడుతుంది ఆఫీసులలోను, స్కూళ్లలోను ఇతరచోట్ల ఆ సమయానికి అందరూ లేచినిలబడి మౌన ముద్ర వహిస్తారు

రష్యాపై ఇరాన్ ఆరోపణ

టెహరాన్, జనవరి 28

ఇక్కడ విద్యార్థి ప్రదర్శనలను రష్యా రెచ్చగొట్టిందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపించింది ఒమ అంతర్గత వ్యవహారాలలో రష్యా "జోక్యం" చేసుకొంటున్నందుకు ఇక్కడ వున్న రష్యా రాయబారికి ఇరాన్ ప్రభుత్వం నిరసన తెలిపింది ఈ విషయాన్ని ఇరాన్ ప్రధాని డా॥ ఆలీ అమిని నేడు ప్రకటించారు

పైలట్ పథకాల పరిశీలన

దక్షిణాది రాష్ట్రాల సమావేశ ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 28

పైలట్ పథకాల మొదటిభాగం నిర్వహణను సమీక్షించడానికి, 1962-63కార్యక్రమం అమలుసమీక్షించడానికి మద్రాసు, కేరళ, మహారాష్ట్రి, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు హైదరాబాదులో ఫిబ్రవరి 6,7 తేదీలలో సమావేశమవుతారు

గ్రామాలలో పనులు కల్పించే పథకంలో భాగంగా ఈ పైలట్ పథకాలను అమలు చేస్తున్నారు

ఆంధ్రప్రదేశ్ లో గన్నవరం, ఇబ్రహీంపట్నం, కొమరోలుల్లో ఈ పథకాలను అమలు చేస్తున్నారు ఈ పథకాల క్రింద గ్రామాలలో పనులు కల్పించేందుకు 2 సంవత్సరాలలోరు 2 లక్షలు గ్రాంటుగా ఆయా బ్లాకులకు ఇస్తారు

వచ్చే సంవత్సరం ఇట్టివి 16 పథకాలను మంజూరు చేయవలసిందిగా ప్రణాళికాసంఘాన్ని ఆంధ్రప్రభుత్వం కోరింది కనీసం 10 పథకాలవైనా ప్రణాళికాసంఘం మంజూరు చేస్తుందని భావిస్తున్నారు

పైలట్ పథకాల పరిశీలనకు ప్రాంతీయ సమావేశాలు మరి రెండు జరుగుతాయి న్యూఢిల్లీలో జనవరి 29, 30లలో జరిగే మహాసమావేశాన్ని పంజాబు, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ లు పాల్గొంటాయి కలకత్తాలో ఫిబ్రవరి 2న ప్రారంభమయ్యే సమావేశంలో అస్సాం, పశ్చిమబెంగాలు, ఒరిస్సా, బీహారు, త్రిపుర, మణిపూరు రాష్ట్రాలు పాల్గొంటాయి

మద్రాసు, ఢిల్లీ రంజీ పోటీ

మద్రాసు, జనవరి 28

ఢిల్లీలో జరుగుతున్న రంజీ ట్రాఫీ క్వార్టర్ ఫైనల్ పోటీలో మద్రాసు నేడుకూడా మూడవరోజు ఆట ముగిసే వేళకు రెండవ ఇన్నింగ్సులో మూడు వికెట్ల నష్టానికి 12 పరుగులు చేసింది

అంతకుముందు పోటీ విరామ సమయాంతరం, ఢిల్లీ రెండవ ఇన్నింగ్స్‌లో 136 పరుగులకు ఆల్ అవుట్ అయింది మద్రాసు బౌలర్లు కృపాల్ సింగ్ 40 పరుగులకు 4 వికెట్లు, వాసుదేవమూర్తి 29 పరుగులకు 4 వికెట్లు తీసుకొన్నారు

"కొత్త వేతన స్కేళ్లను ఆమోదించండి"

ఎన్ జి ఓ సంఘం ప్రకటన

హైద్రాబాద్, జనవరి 28

కొత్త వేతనాల స్కేళ్ళకు ఆమోదం తెలియపరచాలనీ, "అందువల జీతంతో కరువు భత్యాన్ని కలపాలన్న మన న్యాయమైన కోర్కెకు భంగం కలుగదనీ" ఆంధ్రప్రదేశ్ ఎన్ జి ఓ ల సంఘం, ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల యూనియన్లు తమ సభ్యులందరికీ ఆదేశాలిచ్చాయి

ఈ రెండు సంఘాల కార్యవర్గాలు విజయవాడలో ఫిబ్రవరి రెండవతేదీ సమావేశమై పరిస్థితిని పరిశీలించనున్నాయి

షోంబేకు భారత సైన్యాల ఆతిథ్యం

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఎలిజబెత్‌విల్లీలో

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 27

కాటంగాలోని ఎలిజబెత్‌విల్లీలో విరాసలో పనిచేస్తున్న భారత సైనికులు భారత రిపబ్లిక్ దినోత్సవం జరుపుకొన్నారు ఈ ఉత్సవానికి అతిథులుగా కాటంగా నియంత మోసె షోంబే, ఆయన అనుయాయులను భారత సైనికులు ఆహ్వానించారు

వారంతా హాజరయ్యారు షోంబే ముఖ్యఅతిథి ఆయన వచ్చేటప్పుడు, తిరిగి నిష్క్రమించేటప్పుడు భారత సైనికులు ఆనందంతో కరతాళధ్వనులు చేశారట

లావోస్‌లో జాతీయ ప్రభుత్వం అనుసరించగల విధానం

లండన్, జనవరి 27

లావోస్‌లో జాతీయ ఐక్య ప్రభుత్వం గనుక త్వరగా ఏర్పడితే, అది వెనువెంటనే తటస్థ విధానాన్ని అమలు జరుపుతుందని సౌవన్నా ఫౌమానే డిక్కడ తెలిపారు

ఈయన పారిస్ నుండి విమానంలో లండన్ మీదుగా రంగూన్ వెళుతూ, ఇక్కడ కొద్దిసేపుఆగారు లావోస్‌లో జాతీయ ఐక్య ప్రభుత్వం త్వరలోనే ఏర్పడగలదని ఆశిస్తున్నానన్నారు

మంచం తేలేదని రజకునిపై దౌర్జన్యం

బుట్టాయగూడెం, జనవరి 25

వరంగల్ జిల్లా ములుగుతాలూకా ఏటూరునాగారం పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఖుదాబక్ష్ సబ్ యిన్‌స్పెక్టర్‌తో సహబుట్టాయగూడెం గ్రామానికి 11 వ తేదీ రాత్రికి వచ్చి, గ్రామ చాకిలి బక్కయ్యను పిలిచి ఎడుకు నేందుకు మంచాలుతీసుకెగమ్మని చెప్పి గ్రామం లోకి పంపించాడు మంచాలు యిచ్చుటకు గ్రామస్తులు నిరాకరించినారు వెంటనే బక్కయ్య వచ్చి చెప్పుకోగా, అతనిమీద పడి విపరీతంగాకొట్టాడు సబ్‌యిన్‌స్పెక్టర్ చూస్తూఊరంగా ఉన్నారు

మోటారు కార్మికులకు 8 గంటల పని దినం

మార్చి 31 నాటికి దేశమంతటా అమలు

న్యూఢిల్లీ, జనవరి 28

మోటారు రవాణా కార్మికులచట్టం (1961) వివిధ రాష్ట్రాలలో ఏయే తేదీలలో అమలుకు వచ్చేదీ తెలియపరుస్తూ భారత ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది

ఈ చట్టం దేశమంతటా మార్చి 31వ తేదీకి అమలులో వుంటుంది

మోటారురవాణాసంస్థలలోపనిచేసే కార్మికులకు 8 గంటల పని దినాన్నిగాని, లేక 48 గంటల వారాన్నిగాని నిర్దేశిస్తుంది

ఈ చట్టం రిపబ్లిక్ దినంనాడు మధ్య ప్రదేశ్‌లో అమలులోకి తెచ్చారు

ఫిబ్రవరి ఒకటవ తేదీన అస్సాం, కేరళ, మైసూరు, ఒరిస్సా, పంజాబు, ఢిల్లీ, హిమాచల ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులలో అమలులోకి వస్తుంది పశ్చిమ బెంగాలులో మార్చి ఒకటవతేదీన మద్రాసు, మహారాష్ట్రి, ఉత్తర ప్రదేశ్‌లో మార్చి 21 వ తేదీ అమలు పరుస్తారు

ఇంకా మిగిలిన రాష్ట్రాలలోనూ కేంద్రపాలిత ప్రాంతాలలోనూ ఎప్పుడు అమలుపరిచేదీ ప్రభుత్వమే ప్రకటిస్తుంది

ఈ చట్టం ప్రకారం మోటారు రవాణా సంస్థలు రిజిస్టరు కావాలి కార్మికులకు కాంటీన్లు, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి ఓవర్ టైం పనిచేసినందుకు అదనంగా చెల్లించాలి ఏటా జీతంతో సెలవులు ఇవ్వాలి

మోటారు రవాణా పరిశ్రమలలో పిల్లలు పనిచేయడాన్ని యీ చట్టం నిషేధిస్తుంది మేజర్లుకాని కార్మికుల చేత పనిచేయించుకోవాలంటే వారి కరీ దార్ధ్యానికి సంబంధించిన సర్టిఫికేటు యజమానివద్ద వుండాలి

శ్రీ యల్లమందా రెడ్డి, శ్రీ గురుస్వామి రెడ్డి గార్ల పర్యటన

కనిగిరి, జనవరి 29

నెల్లూరుజిల్లా కనిగిరి నియోజకవర్గములో మార్కాపురం పార్లమెంటు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ గుజ్జుల యల్లమందా రెడ్డి, కనిగిరినియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కోటపాటి గురుస్వామి రెడ్డిగార్లు యీ నెల 11, 12, 13, 14 తేదీలలో మోపాడు ఫిర్కా, కనిగిరి ఫర్కాలలో 40 గ్రామాలలో పర్యటించి 11 వ తేదీ రాత్రికి అయ్యవారి పల్లెలోనూ, 12 వ తేదీ రాత్రి పెద యిర్లపాడులోనూ, 14 వ తేదీ రాత్రి చిన్న యిర్లపాడులోనూ బహిరంగసభల్లో ప్రసంగించారు

పై సభలలో శ్రీ జి యల్లమందా రెడ్డిగారు గత 14 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో బీదలు మరీ బీదలైనారని, ధనికులు మరీ ధనికులు అయ్యారని విమర్శించారు

శ్రీ కోటపాటిగురు స్వామిరెడ్డిగారు మాట్లాడుతూ అసెంబ్లీలోనూ,బయటా కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషిని, ప్రత్యేకంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు కొరకు కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషిని వివరించారు బీదలు కిష్టాలుతోలాగలంటేభూస్వాములతో,జమీందార్లతో కరసిపోయిన కాంగ్రెసు ప్రభుత్వాన్ని గద్దెనుండి దించనిదే సాధ్యంగాదు అన్నారు

సభలతర్వాత"కష్టజీవి" బుర్రకథలు చెప్పబడినవి

రామచంద్రపురం సభ

రామచంద్రపురం, జనవరి, 29

రామచంద్రపురం పట్టణంలో కమ్యూనిస్టు పార్టీ ఎన్నికల బహిరంగ సభ శ్రీ జె బ్రహ్మానందంగారి అధ్యక్షతను సంక్రాంతినాడు జరిగింది

ఈ సభలో కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ చెలికాని రామారావు, రామచంద్రపురం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ బలపర్చుతున్న స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ నందివాడ సత్యనారాయణరావు, తూ॥గో॥ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావుగార్లు ప్రసంగించారు

ఉపన్యాసాల అంతరం జూనియర్ నాజర్ దళంవారిచే పిట్టలదొర నాటిక ప్రదర్శనం జరిగింది

నీలపల్లిలో ఎర్రజెండా ప్రతిష్ఠాపన

నీలపల్లి, జనవరి 28

తూర్పు గోదావరి జిల్లా తాళ్ళరేవు నియోజకవర్గంలోని నీలపల్లిలో శ్రీ చెల్లే వెంకన్న గారు ఎర్రజెండానుతిష్ఠించారు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సాకా వెంకట్రావుగారు మాట్లాడారు

రాజేశ్వరరావుగారి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

లోను కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ భూమి వారికీయలేదు అంతేకాదు యిప్పుడు వాళ్ళు నివసిస్తున్న భూమి నుండికూడా వాళ్ళయిండ్లను పీకివేస్తామంటున్నది యిదేమి అన్యాయం అంటే పట్టించుకోటంలేదు వారికి ప్రత్యామ్నాయస్థలం చూపడంలేదు ఈ దురన్యాయం జరగకుండా వుండాలంటే, ప్రజలు చైతన్యవంతులై, ధిక్కారంగా ప్రతిఘటించాలని, వారి అండను కమ్యూనిస్టుపార్టీ వుండి పోరాడుతుందని హర్షధ్వానాలమధ్య హామీ యిచ్చారు ఎఫ్ యార్టు సమీపంలో మల్కాపురంలో ఎలాగ ఈ సమస్య ప్రతిఘటించి, కమ్యూనిస్టుపార్టీ యితరులతో కలిసి పోరాడి సాధించిందో వివరించారు విశాఖపట్నం నుండి పిచ్చాసుపత్రిని తరలించే ప్రభుత్వ యత్నాన్ని ప్రస్తావించి దానిని ప్రతిఘటించాలని ఉద్బోధించారు

సన్యాసిరావుగారు, స్థానికంగా కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న సేవను, పోరాడుతున్న సమస్యలనూర్చి వివరించారు

జయజయ ధ్వానాల మధ్య సభ ముగిసింది

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి, జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి విజ్ఞప్తి చేయగా విశాఖణట్టణ రిక్షా కార్మికులు రు 116 లు సమర్పించారు అలాగే ఎఫ్‌యార్డులో పనిచేసే 140 మంది పెయింటర్లు రు 400 లు వాగ్దానముచేసి, 116 రూపాయలు సమర్పించారు

కనీస నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ పోటీచేస్తుందని తెలియగానే అనేక కార్మిక సంఘాలు, వృత్తి సంఘాలు, యితర ప్రజాసంఘాలు, వివిధ పార్టీలు వారి విధానాలు, అభ్యర్థుల అర్హతల పరిశీలించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి అయిన పోతిన సన్యాసిరావుగార్ని బలపర్చడానికి నిశ్చయించుకున్నారు. వీటిలో ముఖ్యమైన సంస్థలు విశాఖ ఏరియా మత్స్యపారిశ్రామికుల సంఘం, విశాఖ ఏరియా రజక సంఘం, విశాఖపట్టణ 30వ వార్డు క్రంచర్ పాలెం, విశాఖపట్టణం మునిసిపాలిటీలో 30 వ వార్డు ప్రజాప్రతినిధుల కమిటీ, విశాఖ ఏరియాయువజన సంఘం, విశాఖ ఏరియా మహిళాసంఘం మున్నగు వి

ముఖ్యమంత్రి వద్దకు టీచర్ల రాయబారం

జీతాల ఆప్షన్ గడువు పొడిగించాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, జనవరి 29

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఉపాధ్యాయ సంఘాల తరఫున శ్రీయుతులు డి ఎస్ సుబ్రహ్మణ్యం (ఎం ఎల్ సి), ఎస్ రామకృష్ణయ్య (ఎం ఎల్ సి), పి శ్రీరామమూర్తి (ఎం ఎల్ సి) ఎం రామచంద్రరావు, ఎ పూర్ణచంద్రరావు, పి రామచంద్రరావు, బి బి సుబ్బయ్య, ఎం నాగయ్యగార్లు ముఖ్యమంత్రిని కలుసుకొని, రాష్ట్రంలో పదివేలమంది ఉపాధ్యాయులు సంకటాలు చేసిన మహాజర్లను సమర్పించారు కరువుభత్య విలీనీకరణ పథకంలో అన్ని వర్గాలకు చెందిన ఉపాధ్యాయులకు ఎక్కువ సహాయం చేయాలని మహజర్లలో కోరారు

ఉపాధ్యాయ ప్రతినిధులు ఈక్రింది అంశాలను ముఖ్యమంత్రికి నొక్కి చెప్పారు

1 కరువుభత్య విలీనీకరణ పథకంలో ప్రతి ఉపాధ్యాయునికి కనీసం రు 5 అదనంగా మంజూరు చేయాలి

2 సమితి స్థాయివరకు పనిచేస్తున్న వారందరికి 1961 మార్చి 1 వ తేదీనుండి కాంపెన్సేటరీ అలవెన్సు వర్తింపజేయాలి

3 వేతనాల సవరణలో జరిగిన లోటుపాట్లను పరిశీలించడానికి ఒక కమిటీని ఏర్పాటుచేయాలి

4 ఆప్షన్‌కోసం ఇచ్చిన గడువును పొడిగించాలి

5 అన్ని వర్గాలకుచెందిన ఉపాధ్యాయులు రిటైర్‌మెంటు వయస్సును 58 కు హెచ్చించాలి

6 1958 పథకం కింద నిర్ణయం కాట్టి క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లు, హయ్యర్ గ్రేడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు మెకానిక్కులు, ప్రొవిజనల్ ఇన్‌స్ట్రక్టర్లు, రెండవ గ్రేడు పండితులు, తదితరులు జీతాల స్కేళ్లు వెంటనే నిర్ణయించాలి

ముఖ్య మంత్రి సావధానంగా విని, ఈ సమస్యలను మంత్రివర్గం సానుభూతితో పరిశీలిస్తుందని చెప్పారు

ఉపాధ్యాయ ప్రతినిధులు ఆర్థిక, విద్యా మంత్రులను కూడా కలుసుకొని ఈ విషయంలో తమకు తోడ్పడాలని కోరారు

విజయవాడలో కమ్యూనిస్టు మహిళా కార్యకర్తల సమావేశం

విజయవాడ, జనవరి 27

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు మహిళా కార్యకర్తల సమావేశం నేడు మధ్యాహ్నం మూడుగంటలకు విజయవాడ దక్షిణ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారింట్లో జరిగింది

సమావేశానికి శ్రీమతి జోళ్యభట్ల సుబ్బమ్మగారు అధ్యక్షత వహించారు సభకు విజ్ఞప్త పేటలనుండి సుమారు 50 మంది కార్యకర్తలు హాజరయ్యారు

విజయవాడ ఉత్తర, దక్షిణ నియోజకవర్గాల పరిస్థితులనుగురించి, మహిళా కార్యకర్తలు తీసుకొనవలసిన కార్యక్రమాన్ని గురించి పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి వెంకటేశ్వరరావు, శ్రీ శిరపు అప్పారావు, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగార్లు వివరించారు

పట్టణంలో ఎన్నికల ప్రచారం కొనసాగించేందుకై మూడు దళాలుగా ఏర్పడి పనిచేయాలని కార్యకర్తలు నిర్ణయించుకొన్నారు

కిరాయి సైనికుల ఆచూకీకి వ్యవధి కావాలట

షోంబే కోర్కె

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 28

కాటంగాలోని విదేశీ కిరాయి సైనికుల ఆచూకీతీయటానికి తన కొక నెల వ్యవధికావాలని షోంబే నేడు విరాస అధికారులను కోరాడు



సంప్రతింపుల ద్వారానే భారత-చైనా సరిహద్దు సమస్య పరిష్కారం సాధ్యం

కాన్పూరు సభలో శ్రీ డాంగే వివరణ

కాన్పూర్, జనవరి 28

భారత-చైనా సరిహద్దు సమస్యపై కమ్యూనిస్టుపార్టీ దృక్పథం స్పష్టంగానే ఉందనీ, అది సరైన దృక్పథమేనీ భారత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్ ఎ డాంగే నేడిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు

ఈ సమస్యను సంప్రతింపులద్వారా పరిష్కరించాలనే కమ్యూనిస్టుపార్టీ కోరుతోందనీ, దీని పై ఉభయదేశాల మధ్య ఒక అంగీకృతమైన పరిష్కారం సాధ్యమేననీ విశ్వసించుతూందనీ శ్రీ డాంగే అన్నారు

కమ్యూనిస్టుపార్టీ ఈ విధంగా అభిప్రాయపడుతున్నప్పటికీ పార్టీపై అనేక రకాల దుష్ప్రచారాన్ని వ్యతిరేకులు సాగించుతూనే ఉన్నారని ఆయన అన్నారు

ప్రభుత్వ ఆర్థిక విధానాలను శ్రీ డాంగే విమర్శించుతూఉత్పత్తి,జాతీయ సంపద పెరిగినప్పటికీ ప్రజల సమస్యలు పరిష్కారంకాలేదని అన్నారు మొత్తం సంపదంతా కొద్దిమంది చేతుల్లోనిక్కిందని అన్నారు జనాభా పెరిగిపోవడం వలన ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థను అదినిష్ఫలం చేసిందనే వాదన పూర్తిగా హాస్యాస్పదంగా ఉందని అన్నారు పెట్టుబడిదారీవర్గ అనుకూల విధానాలవలననే ప్రణాళికవలనసత్ఫలితాలు కల్గడంలేదని అన్నారు

సమ్మె సమస్యపట్ల ప్రధానిసిరిమావో వైఖరి

కొలంబో, జనవరి 26

దేశంలో ప్రస్తుతం సాగుతూన్న సమ్మె వల్లవ సమస్య పరిష్కారంగురించి ఆలోచించేందుకు ఇంటర్వ్యూ ఇవ్వవలసిందిగా, సిలోన్ ట్రేడ్ యూనియన్ల సంయుక్త సంఘం కోరిన కోర్కెను ప్రధాని శ్రీమతి సిరిమావో త్రిణీకరించింది సమ్మెదారుల న్యాయమైన కోర్కెలను పరిశీలించేందుకు ప్రభుత్వం ఎప్పుడూసిద్ధమే నీ, అయితే సమ్మె సాగుతూండగా సంప్రతింపులకు అంగీకరించనీ ఆమె అన్నారు

గుంటూరు జిల్లా పరిషత్ సావనీర్

గుంటూరు, జనవరి 26

గుంటూరుజిల్లా పరిషత్‌వారి కృషివల్ల తయారుచేయబడిన సావనీర్ గ్రంథాన్ని నేటి సాయంత్రం జిల్లా పరిషత్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి శ్రీ కాళీ కృష్ణమాచారిగారు ఆవిష్కరించారు

సమావేశానికి జిల్లాకలెక్టర్ కూడా హాజరయ్యారు

సావనీర్ తయారుచేయడంలో సహకరించిన యావన్మందికీ శ్రీ మేడూరి నాగేశ్వరావు అభినందనలు తెలిపారు

శ్రీ కొండవీటి వెంకటకవి, శ్రీ వేదాంతకవి, శ్రీ వెనిశెట్టి సత్యనారాయణగార్లు ప్రసంగించారు శ్రీ గాలిబ్ సాహెబ్‌గారి వందన సమర్పణతో సభ ముగిసింది (వి వి)

సిమ్లా, న్యూఢిల్లీ, అమృతసర్, అంబాలా,జలంధర్, చండీఘర్‌లమధ్య మంచు కురిసిన ఫలితంగా టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంబంధాలు 26 వ తేదీ నుండి చిందర వందర అయ్యాయి

తిరువూరు నియోజకవర్గంలో ఎన్నికల సంరంభం

కమ్యూనిస్టు అభ్యర్థి విజయానికి ప్రజలతోడ్పాటు

తిరువూరు జనవరి 24

కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ఈ నెల 14 వ తేదీ నుండి 18 తేదీ వరకు తిరువూరు బ్లాకులోని గ్రామాల పర్యటనకు బయలుదేరిన శాసనసభ అభ్యర్థి శ్రీ సుంకర వీరభద్రరావు, పార్లమెంటు అభ్యర్థి శ్రీ నందూరి ప్రసాదరావు, జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ పేట రామారావు ప్రభృతులు జయప్రదంగా తమ కార్యక్రమాన్ని ముగించుకొని 16 నుండి 19 వ తేదీ వరకువిస్సన్నపేట బ్లాకుగ్రామాలలోపర్యటించారు

అరుణపతాకం రెపరెపలాడుతున్న కారు గ్రామాలలోకి రావటంతోనే ప్రజలు ఎక్కడికక్కడే వందల సంఖ్యలో వచ్చి ఈ సారి తమ వోట్లు కమ్యూనిస్టు పార్టీకి ఇవ్వవలచామనీ తప్పక ఈ దఫా కమ్యూనిస్టులు గెలవాలని కోరుకుంటున్నామని ఎంతో ఆప్యాయతను ప్రదర్శించుతున్నారు

ఈ పర్యటనలో పోలిశెట్టిపాడు, కాకర్ల, చాట్రాయి, తాతకుంట్ల, మారేమండ, ఆరుగొలను, విస్సన్నపేట, జనార్దనవరం, కోటపాడు, చిన్నంపేట, పుట్రేల గ్రామాలలో ప్రజలు ఎంతో వుత్సాహాన్ని ప్రదర్శించారు

16 వ తేదీరాత్రి పోలిశెట్టిపాడు గ్రామంలో బహిరంగసభ జరిగింది శ్రీ పులగం రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు శ్రీ సుంకర వీరభద్రరావు, శ్రీ నందూరు ప్రసాదరావు, జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ పేట రామారావుగార్లు ఉపన్యసించారు సభానంతరం కరీం దళంవారిచే పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పబడింది

ఈ గ్రామం మొట్ట మొదటిరోజు కాంగ్రెసు గ్రామంగా వుంటూ వుండి అయితే, ఈ సంవత్సరం గ్రామంలో వివిధ వర్గాలప్రజలలో కొంత మార్పు వచ్చింది సభకు దాదాపు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు

చాట్రాయి గ్రామంలో జరిగి సభకు శ్రీ పేట రామారావుగారు అధ్యక్షులవహించారు శ్రీ నందూరు ప్రసాదరావుగారు ఉపన్యసించారు

సభకు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు

కోటపాడు గ్రామంలో జరిగిన సభకు శ్రీ గారపాటి నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు సభలో శ్రీ పేట రామారావు, శ్రీ సుంకర వీరభద్రరావు, శ్రీ నందూరుప్రసాదరావు ప్రభృతులు ప్రసంగించారు

పుట్రేల గ్రామంలో జరిగిన సభకు శ్రీ సుంకర వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు

శ్రీ నందూరు ప్రసాదరావు, పేట రామారావుగారు ఉపన్యసించారు సభలో వుత్సాహం వెల్లివిరిసింది తెల్లదేవరపల్లి గ్రామంనుండి బ్యాండు వాద్యంతో, అరుణతాకాలతో పెద్ద సమూహం కదిలివచ్చింది అలాగే చనుబండ, వేమిరెడ్డిపల్లి గ్రామాల నుండి కూడా బ్యాండు వాయిద్యాలతో, ఎర్రజెండాలతో జయజయ ధ్వానాలు చేసుకుంటూ పెద్దసంఖ్యలో హాజరైనారు

సభానంతరం చనుబండ ప్రజానాట్యమండలి వారు ఓటెవరికి" ఎట్టలదొర, చెంచువేషాలు ప్రదర్శించారు అంతరం కరీం దళంవారిచే బుర్రకథ చెప్పబడింది

చిత్తిపూరులో జరిగిన బహిరంగ సభకు విస్సన్నపేట బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కేమిశెట్టి కోటయ్యగారు అధ్యక్షత వహించారు సభలో శ్రీ సుంకర వీరభద్రరావు, శ్రీ పేట రామారావు ప్రభృతులు ప్రసంగించారు సభానంతరం పల్నాటి యుద్ధం బుర్రకథ చెప్పబడింది

గ్రూపు సమావేశాలకు, బహిరంగ సభలకు దాదాపు 10వేలమంది ప్రజలు హాజరైనారు ఈసారి తప్పక కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సుంకర వీరభద్రరావు విజయం తథ్యం అని ప్రజలు బాహాటంగా చెపుతున్నారు

తిరువూరు తాలూకా ఆర్లపాడు గ్రామంలో శ్రీ మందడపు కృష్ణమూర్తిగారి అధ్యక్షతను కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుల, పెద్దల సమావేశంజరిగింది సమావేశానికి తిరువూరు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ చెరుకూరి జయరామయ్య, పూటుకూరు గ్రామకమిటీ సభ్యులు శ్రీ పి వెంకటేశ్వరరావు, శ్రీ పి వెంకట్ వీరభద్రరావు వగైరాలు హాజరయ్యారు

తదనంతరం 15 మందితో ఎన్నికల కమిటీని ఏర్పాటు చేశారు

కేరళలోని తెలిచ్చెరి తాలూకాలో లారీప్రమాదం జరిగి రెండువల్ల అందులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు వ్యక్తులు మరణించారు

వెండి బంగారు ధరలు

విజయవాడ, జనవరి 29

(మధ్యాహ్నం గం 1 వరకు)

బంగారం	
మేలిమి పాళ్లూ	120 00
మూసా	1 0 00
నవరసు	100 50
కిండి 100 తులములు	207 00
1 తులము	2 12

రేడియో

బుధవారం, జనవరి 31

శకం 1888 మాఘ 11

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం 6 30 సుప్రభాతం 6 35 భక్తిరంజని (హైదరాబాదు) 6-55 ప్రసార తరంగిణి, 7-0 తెలుగు వార్తలు 7 15 సంగీత శిక్షణ 7 30 వీణ, 8 0 ఆంధ్ర వార్తలు, 8-15 హిందీ వార్తలు 8-30 సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగీతం 11 40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు), 12-10 లలిత సంగీతం 12-30 కార్మికులకు 1-0 హైదరాబాదు నుండి రేలె 1-30 టి ఆర్ సుబ్రహ్మణ్యం 1-50 తెలుగు వార్తలు, 2-0 సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థులకు 7-0 తెలుగు వార్తలు 7-15 గ్రామస్థులకు 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-30 లలిత సంగీతం 8-0 మద్రాసు నుండి రేలె 8-30 ఆకాశవాణి వాద్యబృందం 9-0 ఆంధ్ర వార్తలు 9 15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రేలె 9-50 శ్యామశాస్త్రి కృతులు 10-30 సమాప్తి

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తెలుగు వార్తలు 7 15 సంగీత శిక్షణ, 7-30 డి పరోజ, 8-0 ఆంధ్ర వార్తలు 8-15 హిందీ వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 సమాప్తి

మధ్యాహ్నం. 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు [ఉర్దూ], 12-30 కార్మికులకు (పి 8), 1-0 మహిళలకు 1-30 సితార్ 1-50 తెలుగు వార్తలు 2-0 హైదరాబాదు రేలె, 2-10 ఉర్దూ వార్తలు, 2-40 హైదరాబాదు రేలె 2-30 సమాప్తి

సాయంత్రం 6 0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 కిటకంబం [ఉర్దూ] 7-0 తెలుగు వార్తలు 7-15 హిందీ ప్రసంగం, 7-30 శ్రోతలకు కోరిన పాటలు 8-0 నాటకం (మన 8) 8-30 ఎం. ఎస్. లక్ష్మీనారాయణన్ 9-0 ఆంధ్ర వార్తలు 9-15 ఉర్దూ వార్తలు, 9-30 ఢిల్లీ నుండి రేలె; 9-45 కుమారి సంగీత్ 10-10 సుబుద్ధ సంగీత్ 10 30 సమాప్తి

హైదరాబాద్ బి

60.12 మీ (4990 కిలోహెర్జ్)

ఉదయం: 6 30 హైదరాబాదు ఎ రేలె, 7-45 సమాప్తి

49 02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 11-40 హైదరాబాదు ఎ రేలె, 12 10 కమెర్షియల్ 12-30 హైదరాబాదు ఎ రేలె 2-0 డి పరోజ, 2-30 సమాప్తి,

60 12 మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 6-0 హైదరాబాదు ఎ రేలె 6-15 గ్రామస్థులకు 7 0 తెలుగు వార్తలు 7-15 గ్రామస్థులకు 7-30 హైదరాబాదు ఎ రేలె 9-15 సంగీత నాటకం గజాలు 9-30 హైదరాబాదు ఎ రేలె, 10-30 సమాప్తి

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోహెర్జ్)

42 30 మీ (6985 కిలోహెర్జ్)

ఉదయం 6-45 మంగళగానం 7-0. తెలుగు వార్తలు 7-15 వాద్యగోష్ఠి 7-30 మద్రాసు ఎ రేలె 8-0 ఆంధ్ర వార్తలు 8-15 సమాప్తి.

211 8 మీ (1420 కిలోహెర్జ్)

41 32 మీ (7260 కిలోహెర్జ్)

మధ్యాహ్నం 12-0 కార్మికులకు 12-30 మద్రాసు ఎ రేలె, 1-0 కిటకంబం 1-30 ఆంధ్ర వార్తలు 1-40 గీతమంజరి 1-50 తెలుగు వార్తలు 2-0 మధురగీతం; 2-10 మద్రాసు ఎ రేలె 2-30 సమాప్తి

211 8 మీ (1420 కిలోహెర్జ్)

60.98 మీ (4920 కిలోహెర్జ్)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం 5 50 స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు [ఆంగ్లం] 6-0 ఆంధ్ర వార్తలు 6-5 మద్రాసు ఎ రేలె 6-15 కార్యక్రమ వివరణ [తమిళం] 6-20 కిటకంబం, 7-0 తెలుగు వార్తలు 7-15 బృందగానం; 7-30 సంగీత మాల, 7-45 తెలంగాణా జానపద గేయాలు డా॥ బి రామరాజు ప్రసంగము 8-0 ఆమరత్యాగి [నాటిక] రచన శ్రీనివాసులు 8 30 మద్రాసు ఎ రేలె, 9-0 ఆంధ్ర వార్తలు, 9-15 ఆంగ్లము 9-25 వాద్య సంగీతం, 9 30 ఢిల్లీ నుండి రేలె, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 సమాప్తి

విశాఖజిల్లాలో కమ్యూనిస్టుపార్టీకి విజయావకాశాలు

కమ్యూనిస్టు అభ్యర్థులపై ప్రజల ఆదరం
షి. వి జి పై వేలంవెర్రి ఆసక్తి అదృశ్యం

రాజకీయ వాతావరణంపై జిల్లా కమ్యూనిస్టునాయకుని సమీక్ష

యలమంచిలి, జనవరి 26

విశాఖపట్నం జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ 8 శాసనసభ స్థానాల్లోను, రెండు పార్లమెంటుస్థానాల్లోను అభ్యర్థులను పోటీపెట్టింది అన్ని స్థానాల్లోనూ పోటీ ముక్కోణంనుండి ఆరువరకు వున్నది వాతావరణం కమ్యూనిస్టు అభ్యర్థులకు పానుకూలంగానే ఉంది

ఈ విషయాన్ని వివరిస్తూ జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎం వి భద్రరంగారావు యిలా వ్రాస్తున్నారు

అన్ని నియోజకవర్గాలలోనూ పార్టీ సభ్యులు, పానుభూతిపరులు సైకిళ్ళపై దళాలుగా ఇయలుదేరి గ్రామగ్రామానికి కమ్యూనిస్టుపార్టీ పిలుపును అందిస్తున్నారు

పార్టీ ఎన్నికలప్రచారం ముందుగా పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రారంభం కావడంవలన, యిప్పటికి పార్టీ దళాలు అన్ని గ్రామాలను చూచాయి ఈ నియోజకవర్గం పెద్దూండ్లుశాస్త్రులు రిజర్వు చేయబడింది కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి పుట్టభద్రుడు, మంచివక్త కావడంవలన, ఏ గ్రామానికి వెళ్ళినా అభ్యర్థి శ్రీ మంచే పిచ్చయ్యకే మా వోటు అని పిలుపులోంది కాంగ్రెసును తోడిం చాలనే పట్టుదల తోను, కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి సమర్థత, యోగ్యతలుండడంవలనను కమ్యూనిస్టుపార్టీ ప్రచారం ప్రజామోదం పొందుతోంది

చోడవరం నాయకుడు శ్రీ గొడ్డం సన్యాసిరావుగారు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని గెలిపించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు పార్టీప్రచార ఫలితంగాను, యితర పరిస్థితుల వలనను లోగడ వ్యతిరేకంగావున్న గ్రామాలు- ముఖ్యమైన వి - ఈసారి కమ్యూనిస్టు పార్టీవైపు మొగ్గాయి పోటీలో స్వతంత్రపార్టీ జనసంఘం, ప్రజాపార్టీ అభ్యర్థులవారున్నా, వారి పోటీ నామమాత్రం పోలే కాంగ్రెసు అభ్యర్థికి వీగ్రామంవెళ్ళినా ముఖ్యంగా పాయకరావుపేట బ్లాక్‌లోని గ్రామాలలో అయనను ఎదుర్కోవాలే కిలబడడంలేదు. పాయకరావుపేట తీరును కమ్యూనిస్టులు గెలుస్తారనే జనవాక్కిం సర్వత్రా వినబడుతోంది

యలమంచిలి: ఈ నియోజకవర్గంలో పోటీ విషయం చాల ఆలస్యంగానిర్ణయంజరిగినప్పటికీ, ప్రచారం ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ, పార్టీ సభ్యులు, పానుభూతిపరులు సైకిళ్ళమీద బయలుదేరి, రోజుకు పది గ్రామాలకు తక్కువకాకుండా ప్రచారం చేస్తున్నారు నియోజకవర్గంలోని సగానికి పైగా గ్రామాలను పూర్తి చేశారు ప్రచార ప్రారంభంలో కొంత జంకు వున్నప్పటికీ, ప్రజలు చూపుతున్న ఆదరణ చాలా పుత్సాహంగా వున్నది. లోగడ కాంగ్రెసు గ్రామంలో ప్రసిద్ధి చెందిన కొమ్మవరం గ్రామంలో, వారగంటు వారు పీ ఫు ల్ లో చెందాలు కిట్టి చుట్టు ప్రక్కల గ్రామాలకు ప్రభావాలకి బయలుదేశారు. అదేవిధంగా కిలవల అంగీకరించారు

కసితి ఈ నియోజకవర్గంలోని పార్టీ సభ్యులు, పానుభూతిపరులు సుమారు 100 సైకిళ్ళమీద బయలుదేరి రెండు దఫాలుగా నియోజకవర్గమంతా ప్రచారం చేశారు ప్రచారం ప్రారంభం కంటే పరిస్థితి చాల అనుకూలంగా వుంది లోగడ 1955 లో కాంగ్రెసుకు అనుకూలంగా వోటు చేసిన కొన్ని గ్రామాలలో గణనీయమైన మార్పు కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా వచ్చింది

భీమునిపట్నం నియోజకవర్గంలో కూడా ప్రచారం బాగాజరుగుతోంది చాలకాలంనుండి పార్టీకి వ్యతిరేకంగా వుంటూవచ్చిన రెండుగ్రామాలువూర్తిగా పార్టీకి అనుకూలంగా మారడమే గాక, ఆ గ్రామాలముఖ్యులు అభ్యర్థితో కూడ తిరిగి ప్రచారం చేస్తున్నారు ఈ నియోజకవర్గంలోని కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎ వి జి రాజు, నియోజకవర్గంలోనే పలులజిల్లా కడుకు 400 మందికిమించి ఏ సభకూ హాజరు కాలేదు గతంలో రాజుగారిని చూడాలని వేలంవెర్రిగా వచ్చే ప్రజలు ఈ నియోజకవర్గంలో లేరు అందుచే తాను యింటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని ప్రకటించుకున్నాడు దానిని బట్టి శ్రీ ఎ వి జి కి భీమునిపట్నం నియోజకవర్గం ఎలా వున్నదో స్పష్టమవుతూంది

గొలుగొండ ఇక్కడ 19వ తేదీనుండి ప్రతిరోజూ అభ్యర్థితోసహా 25 మంది సైకిళ్ళపైనాల్గ్రామగ్రామానమిట్టింగులు ఆరుపుతున్నారు పార్టీ దళాలు సైకిళ్ళపోట్లా ప్రజలు ఆదరించి ఈసారి కమ్యూనిస్టుపార్టీకే వోటు చేస్తామని చెప్తున్నారు

చింతపల్లి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలుచేసిన సంగతి తెలియగానే, భింతపల్లిలోఎర్రజెండాలు ఎగురవేసి దళాలుగా విభజించుకొని గ్రామాలకు ప్రచారానికి బయలుదేరారు

అనకాపల్లి పార్లమెంటు సీటులో, పార్టీ పోటీచేసే శాసనసభ నియోజకవర్గాలలో, యిద్దరి అభ్యర్థుల ప్రచారం కలిసే జరుగుతోంది మొత్తంగా చూచి పుడు కమ్యూనిస్టు అభ్యర్థులకే పైచేయిగా కనబడుతోంది

కణితి ఈ నియోజకవర్గంలోని పార్టీ సభ్యులు, పానుభూతిపరులు సుమారు 100 సైకిళ్ళమీద బయలుదేరి రెండు దఫాలుగా నియోజకవర్గమంతా ప్రచారం చేశారు ప్రచారం ప్రారంభం కంటే పరిస్థితి చాల అనుకూలంగా వుంది లోగడ 1955 లో కాంగ్రెసుకు అనుకూలంగా వోటు చేసిన కొన్ని గ్రామాలలో గణనీయమైన మార్పు కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా వచ్చింది

భీమునిపట్నం నియోజకవర్గంలో కూడా ప్రచారం బాగాజరుగుతోంది చాలకాలంనుండి పార్టీకి వ్యతిరేకంగా వుంటూవచ్చిన రెండుగ్రామాలువూర్తిగా పార్టీకి అనుకూలంగా మారడమే గాక, ఆ గ్రామాలముఖ్యులు అభ్యర్థితో కూడ తిరిగి ప్రచారం చేస్తున్నారు ఈ నియోజకవర్గంలోని కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎ వి జి రాజు, నియోజకవర్గంలోనే పలులజిల్లా కడుకు 400 మందికిమించి ఏ సభకూ హాజరు కాలేదు గతంలో రాజుగారిని చూడాలని వేలంవెర్రిగా వచ్చే ప్రజలు ఈ నియోజకవర్గంలో లేరు అందుచే తాను యింటింటికీ తిరిగి ప్రచారం చేస్తానని ప్రకటించుకున్నాడు దానిని బట్టి శ్రీ ఎ వి జి కి భీమునిపట్నం నియోజకవర్గం ఎలా వున్నదో స్పష్టమవుతూంది

గొలుగొండ ఇక్కడ19వ తేదీనుండి ప్రతిరోజూ అభ్యర్థితోసహా 25 మంది సైకిళ్ళపైనాల్గ్రామగ్రామానమిట్టింగులు ఆరుపుతున్నారు పార్టీ దళాలు సైకిళ్ళపోట్లా ప్రజలు ఆదరించి ఈసారి కమ్యూనిస్టుపార్టీకే వోటు చేస్తామని చెప్తున్నారు

చింతపల్లి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలుచేసిన సంగతి తెలియగానే, భింతపల్లిలోఎర్రజెండాలు ఎగురవేసి దళాలుగా విభజించుకొని గ్రామాలకు ప్రచారానికి బయలుదేరారు

అనకాపల్లి పార్లమెంటు సీటులో, పార్టీ పోటీచేసే శాసనసభ నియోజకవర్గాలలో, యిద్దరి అభ్యర్థుల ప్రచారం కలిసే జరుగుతోంది మొత్తంగా చూచి పుడు కమ్యూనిస్టు అభ్యర్థులకే పైచేయిగా కనబడుతోంది

అనకాపల్లి ఇక్కడ 1955 ఎన్నికల్లో ముఖాముఖి పోటీలో కేవలం 600 ఓట్లతేడాతో శ్రీ కె గోవిందరావు పోడిపోయారు, ఇప్పుడు విక్కొటుమి రెండుగాచీలి కాంగ్రెస్, స్వతంత్రపార్టీ రంగంలోకి వచ్చాయి ప్రధానికోడు జనసంఘ అభ్యర్థి ఒకరు మొత్తం లుగురు అభ్యర్థులు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ గోవిందరావు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోనూ పర్యటన పూర్తి చేశారు అనకాపల్లి పట్టణంలో ఒకే దళంలో రోజుకు రెండు ఘడువార్డులు చొప్పు యింటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. స్వతంత్రపార్టీ పార్లమెంటు అభ్యర్థి అనకాపల్లి శాసనసభ అభ్యర్థి యిద్దరూ తుమ్మపాల పంచదార ఫ్యాక్టరీ మేనేజిమెంటులో కీలకమైన స్థానాలలో వుండడంవలన, దానిని పుయోగించుకొని ఓట్లు సంపాదించడానికి తాపత్రయపడుతున్నారు ఏమయినప్పటికీ రాజకీయ పైత్యం ఎక్కువగా వుంది, రాజకీయ ప్రాతిపదికపై ఓటర్లలో మెజార్టీ భాగం కేటాయింపు అయిపోయారు అందుచేతనే శ్రీకాకుళం, విశాఖజిల్లాల కాంగ్రెసు ఎన్నికల నిర్వహణా బాధ్యత తీసుకున్న శ్రీ పి వి, జి రాజు యీ స్థానంలో కాంగ్రెసు గెలుపు కిష్టమని అంగీకరించారు

అరచేతిలో వైకుంఠంచూపే విద్య కాంగ్రెసు ప్రభుత్వానికి అలవాటే

రూ 10 ల లోపు శిస్తురద్దు వాగ్దానాన్ని కాలదన్నటమేగాక రైతాంగంపై విధించిన అదనపుపన్నులే అందుకు సాక్ష్యం

వివిధ నియోజక వర్గాలలో కమ్యూనిస్టుపార్టీ ప్రచారసభలు

విజయవాడ, జనవరి 28

చేసిన వాగ్దానాలను అక్షర తీరగానే కాలదన్నటం కాంగ్రెసు ప్రభుత్వాలకు అలవాటైన విద్యయేననీ, 1955 ఎన్నికల ప్రణాళికలో వాగ్దానంచేసిన రు 10 లలోపు శిస్తురద్దును అతర్వాత నిరాకరించటమే అందుకు నిదర్శనమనీ ఇట్టి దుర్నడత కమ్యూనిస్టుపార్టి అంటావంటా లేదనేందుకు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వ కృషియే ప్రత్యక్ష నిదర్శనమని వివిధనియోజకవర్గాలలో కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజలకు ప్రబోధిస్తున్నారు

మంగళగిరి నియోజకవర్గం పరగల్లు గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభకు శ్రీ ఆర్లపల్లి రాఘవరాజుగారు అధ్యక్షత వహించారు జిల్లా కమ్యూనిస్టు నాయకులు ఈ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, మంగళగిరి బ్లాకు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగార్లు ఉపన్యసించారు శ్రీ పాలకాయల సుబ్బారావుగారు ఈ ఎన్నికల ప్రాముఖ్యతను వివరించి నాయకులను పరిచయం చేశారు

మక్కెనపాలిపేటలో కమ్యూనిస్టుపార్టి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభకు శ్రీ అబ్రహాంగారు అధ్యక్షతవహించారు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగార్లు ఉపన్యసించారు

సభానంతరం ప్రజానాట్యమండలి మంగళగిరివారిచే పాటలు పాడబడ్డాయి

ఈజ గ్రామంలో కమ్యూనిస్టుపార్టి ఆధ్వర్యాన 400 మందికి ఎర్ర జండాలు చేబూని ఊరేగింపు జరిపారు

ఆనంతరం కాజ హరిజన వాడలో జరిగిన బహిరంగసభకు శ్రీ కుక్కామళ్ళ రాఘవరావుగారు అధ్యక్షత వహించారు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, కార్మిక నాయకులు శ్రీ కె మల్లయ్యలింగం, పెదకాకాని బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సింహాద్రి శివారెడ్డి, శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్యగార్లు ఉపన్యసించారు

శింగనమలలో ఎన్నికల కార్యాలయం

శింగనమల, జనవరి 22

అనంతపురం జిల్లా పుట్లూరు నియోజకవర్గంలోని శింగనమల గ్రామములో 18 వ తేదీ కమ్యూనిస్టుపార్టి ఎన్నికల కార్యాలయానికి శ్రీ కొప్పర్ల నారప్ప గారు ప్రారంభోత్సవం చేశారు కొండా ఎగురవేశారు 47 మంది జాయింట్ కార్యదర్శుల కమిటీ ఏర్పాటుచేయబడింది దీనికి శ్రీ కె గౌస్‌మొహిద్దీన్ కార్యదర్శి

పాకెర్లపూడి సభ

కడలి, జనవరి 22

తూర్పుగోదావరిజిల్లా పశ్చిమ నియోజకవర్గంలో పాకెర్లపూడి గ్రామములో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బోడపాటి నర్సింహారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభకు 3500 మంది హాజరైనారు దొడ్డవరం ప్రజలు డప్పులు, కాగడాలు పూలగింపుతోను, కడలి, పాస్లమండ, కాజేపీపాడు గ్రామాలనుండి సైకిళ్ళ పూలగింపుతోను వచ్చారు

సభను శ్రీ అల్లూరి వెంకటరామరాజు ఎం ఎల్ ఎ గారు ప్రారంభిస్తూ పంచవర్ష ప్రణాళికలద్వారా జాతీయాదాయం రు 8000 కోట్ల నుండి రు 12000 కోట్లకు పెరిగిందని కాంగ్రెసు వారు గొప్పలు చెపుతూన్నా నిజానికి యీ పెరిగిన రు 4000 కోట్లు ప్రజలపై వేసిన అదనపు పన్నులు ఒప్ప వేయగాదని వివరించారు

తరువాత శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు కాంగ్రెసు ప్రభుత్వభూటకపు భూసంస్కరణలు, ఉపాధ్యాయులపై జరుగుతున్న బదిలీలు గురించి మాట్లాడారు

తరువాత శ్రీ నాజరు బుర్రకథబృందం బొబ్బిలియుద్ధం కథ చెప్పింది

వానపల్లిలో ఎన్నికల కార్యాలయం

వానపల్లి, జనవరి 24

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట నియోజకవర్గం వానపల్లి గ్రామములో 19వ తేదీ శ్రీ ముత్యాల సుబ్బారాయుడు (స్వతంత్ర అభ్యర్థి) గారి అధ్యక్షతన ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం జరిగింది తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వీరభంట్ల గంగాధరరావుగారు కమ్యూనిస్టుపార్టీ జెండాను ఎగురవేశారు గ్రామములోని ప్రముఖులంతా ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు న్యాయవాది శ్రీ అక్కిరెడ్డి తాతారావుగారు తేనీటివిందు చేశారు

ఆలమూరపాడులో ఎన్నికలకమిటీ ఏర్పాటు

ఆలకూరపాడు, జనవరి 26

ఒంగోలు నియోజకవర్గం ఆలకూరపాడు గ్రామంలో 20 మందితో కమ్యూనిస్టు ఎన్నికలకమిటీ యేర్పాటు చేయబడింది సమావేశానికి 50 మంది హాజరైనారు శ్రీ కవిపర్తి కోటంరాజుగారు అధ్యక్షతవహించారు బ్లాక్ కమిటీ సభ్యులు శ్రీ కొంగర కోటయ్యగారు ఎన్నికల పరిస్థితిని వివరించారు

నమిలెలో బహిరంగసభ

ఆలేరు, జనవరి 24

ఆలేరు నియోజకవర్గం నమిలె గ్రామంలో జనవరి 22 వ తేదీ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది తదనంతరం కమ్యూనిస్టు ఆఫీసుపై ఎర్రజండా ఎగురవేయబడింది తరువాత శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు నెహ్రు ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ మాట్లాడారు

తరువాతనియోజకవర్గంలో పోటీచేస్తున్న శ్రీమతి ఆరుట్ల కమలాదేవి గారిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కొలనుపాక గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కాయితి వీరారెడ్డి ఎర్రజండా ప్రాముఖ్యతను తెలిపారు సుమారు వేయిమంది ప్రజలు హాజరైన సభలో వేదంపేట పశం వారు బుర్రకథ చెప్పారు సాయంత్రం పాటలు పాడారు

పరుచూరులో ఎన్నికల సంరంభం

పరుచూరు జనవరి 26

పరుచూరు శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసుకు బలమైన కేంద్రాలుగావున్న జాగర్లమూడి, అన్నంభొట్లవారిపాలెంలలో ఈసారి కాంగ్రెసుకు మక్కిదురైంది ఆ గ్రామాల ప్రజలు యీసారి కదలి కమ్యూనిస్టు అభ్యర్థుల విజయానికి కృషి చేసున్నారు ఈ నెల 17వ తేదీన శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారిని ఆహ్వానించి గొప్ప బహిరంగసభ జరిపారు

17 వ తేదీ సాయంత్రం జాగర్లమూడిలో శ్రీ సుందరయ్యగారిచే జండాప్రతిష్ఠావ జరిగింది అంగరంగ జరిగిన బహిరంగ సభలో శ్రీ సుందరయ్యగారు ఉపన్యసించారు

రాత్రి అన్నంభొట్లవారి పాలెంలో శ్రీ రానాయుడమ్మగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది శ్రీ సుందరయ్యగారు ప్రసంగించారు

అంతరం, పరుచూరు శాసనసభ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నరమారి శెట్టి వెంకటస్వామి చీరాల నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ, శ్రీ యం రామారావుగార్లు కూడా మాట్లాడారు

సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి ప్రజలు వచ్చారు పరుచూరు నుంచి 40 సైకిళ్లతో ఎర్రజండాలతో కొల్లా వారిపాలెం పెదవారిపాలెం, జాగర్లమూడి, పోలూరు శ్యామలవారిపాలెంలు గుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెం చేరారు

మిన్నపాలెంనుంచి 80 సైకిళ్ళతో ఎర్రజండాలతో ఊరేగింపు - తమ్మరజుపాలెంలగుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెంలో సభాస్థలికి చేరారు

సభానంతరం, బాగులపాలెం కే దొప్పలపూడి సుబ్బయ్య మెమోరియల్ ట్రస్టు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మండ మల్లిఖార్జునరెడ్డిగార్లు కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి గురించి మాట్లాడారు కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు

మదనపల్లె మహిళాదళంచే ఎన్నికల ప్రచారం

రు 300 ల నిధి వసూలు కూడానూ

మదనపల్లె, జనవరి 24

చిత్తూరుజిల్లా మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థి శ్రీ డి సీతారామయ్యగారి వృద్ధమాల శ్రీ పాపమ్మగారి నాయకత్వాన శ్రీమతి డి ఎస్ జె లక్ష్మీదేవి, శ్రీమతి కె యల్ కృష్ణాజీ మరికొందరు స్త్రీలు మదనపల్లిటౌన్‌లో ఇంటింటికి తిరిగి కంకికొడవలి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలనిధిని కూడా వసూలు చేస్తున్నారు ఇప్పటికి సుమారు రు 300 వసూలు అయింది మరొక రు 200 వాగ్దానం వచ్చి విప్రతియింటి పార్టీపైన విశ్వాసం చూపుతున్నారు

బి సావరంలో సభ

తూర్పుగోదావరి జిల్లా నియోజకవర్గానికి చెందిన బి సావరం గ్రామంలో శ్రీ ఎల్లి వీరాస్వామిగారి అధ్యక్షతన కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బహిరంగసభ జరిగింది

సభలో పగరం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బోడపాటి నరసింహారావు, శాసన సభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావు, రాజోలు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తిగార్లు ఎన్నికల ప్రణాళికను వివరించారు

సభానంతరం మోరి ప్రజానాట్యమండలి వారిచే "లంకల బిందెలు" నాటకం ప్రదర్శించబడింది

కేశవదాసుపాలెంలో జరిగిన బహిరంగసభలో శాసనసభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, నియోజకవర్గ అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తిగార్లు మాట్లాడారు రామచంద్రపురం తాలూకాకారిపే బుర్రకథ చెప్పబడింది

రామరాజులంక గ్రామంలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కినుమూరి రంగరాజుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభకు శాసన సభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, నియోజకవర్గ అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తి, బ్లాకు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ దేవ మునులయ్యగార్లుపన్యసించారు రామరాజులంకశివారు పెదతప్పలో జరిగిన సభకు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కినుమూరి రంగరాజుగారు ఉపన్యసించారు (వి వి)

పరుచూరులో ఎన్నికల సంరంభం

పరుచూరు జనవరి 26

పరుచూరు శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసుకు బలమైన కేంద్రాలుగావున్న జాగర్లమూడి, అన్నంభొట్లవారిపాలెంలలో ఈసారి కాంగ్రెసుకు మక్కిదురైంది ఆ గ్రామాల ప్రజలు యీసారి కదలి కమ్యూనిస్టు అభ్యర్థుల విజయానికి కృషి చేసున్నారు ఈ నెల 17వ తేదీన శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారిని ఆహ్వానించి గొప్ప బహిరంగసభ జరిపారు

17 వ తేదీ సాయంత్రం జాగర్లమూడిలో శ్రీ సుందరయ్యగారిచే జండాప్రతిష్ఠావ జరిగింది అంగరంగ జరిగిన బహిరంగ సభలో శ్రీ సుందరయ్యగారు ఉపన్యసించారు

రాత్రి అన్నంభొట్లవారి పాలెంలో శ్రీ రానాయుడమ్మగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది శ్రీ సుందరయ్యగారు ప్రసంగించారు

అంతరం, పరుచూరు శాసనసభ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నరమారిశెట్టి వెంకటస్వామి చీరాల నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ, శ్రీ యం రామారావుగార్లు కూడా మాట్లాడారు

సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి ప్రజలు వచ్చారు పరుచూరు నుంచి 40 సైకిళ్లతో ఎర్రజండాలతో కొల్లావారిపాలెం పెదవారిపాలెం, జాగర్లమూడి, పోలూరు శ్యామలవారిపాలెంలగుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెం చేరారు

మిన్నపాలెంనుంచి 80 సైకిళ్ళతో ఎర్రజండాలతో ఊరేగింపు - తమ్మరజుపాలెంలగుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెంలో సభాస్థలికి చేరారు

సభానంతరం, బాగులపాలెం కే దొప్పలపూడి సుబ్బయ్య మెమోరియల్ ట్రస్టు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మండ మల్లిఖార్జునరెడ్డిగార్లు కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి గురించి మాట్లాడారు కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు

మదనపల్లె మహిళాదళంచే ఎన్నికల ప్రచారం

రు 300 ల నిధి వసూలు కూడానూ

మదనపల్లె, జనవరి 24

చిత్తూరుజిల్లా మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థి శ్రీ డి సీతారామయ్యగారి వృద్ధమాల శ్రీ పాపమ్మగారి నాయకత్వాన శ్రీమతి డి ఎస్ జె లక్ష్మీదేవి, శ్రీమతి కె యల్ కృష్ణాజీ మరికొందరు స్త్రీలు మదనపల్లిటౌన్‌లో ఇంటింటికి తిరిగి కంకికొడవలి గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలనిధిని కూడా వసూలు చేస్తున్నారు ఇప్పటికి సుమారు రు 300 వసూలు అయింది మరొక రు 200 వాగ్దానం వచ్చి విప్రతియింట పార్టీపైన విశ్వాసం చూపుతున్నారు

బి సావరంలో సభ

తూర్పుగోదావరి జిల్లా నియోజకవర్గానికి చెందిన బి సావరం గ్రామంలో శ్రీ ఎల్లి వీరాస్వామిగారి అధ్యక్షతన కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బహిరంగసభ జరిగింది

సభలో పగరం నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ బోడపాటి నరసింహారావు, శాసన సభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావు, రాజోలు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తిగార్లు ఎన్నికల ప్రణాళికను వివరించారు

సభానంతరం మోరి ప్రజానాట్యమండలి వారిచే "లంకల బిందెలు" నాటకం ప్రదర్శించబడింది

కేశవదాసుపాలెంలో జరిగిన బహిరంగసభలో శాసనసభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, నియోజకవర్గ అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తిగార్లు మాట్లాడారు రామచంద్రపురం తాలూకాకారిపే బుర్రకథ చెప్పబడింది

రామరాజులంక గ్రామంలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కినుమూరి రంగరాజుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభకు శాసన సభ్యులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, నియోజకవర్గ అభ్యర్థి శ్రీ భూపతి నారాయణమూర్తి, బ్లాకు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ దేవ మునులయ్యగార్లుపన్యసించారు రామరాజులంకశివారు పెదతప్పలో జరిగిన సభకు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కినుమూరి రంగరాజుగారు ఉపన్యసించారు (వి వి)

పరుచూరులో ఎన్నికల సంరంభం

పరుచూరు జనవరి 26

పరుచూరు శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెసుకు బలమైన కేంద్రాలుగావున్న జాగర్లమూడి, అన్నంభొట్లవారిపాలెంలలో ఈసారి కాంగ్రెసుకు మక్కిదురైంది ఆ గ్రామాల ప్రజలు యీసారి కదలి కమ్యూనిస్టు అభ్యర్థుల విజయానికి కృషి చేసున్నారు ఈ నెల 17వ తేదీన శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారిని ఆహ్వానించి గొప్ప బహిరంగసభ జరిపారు

17 వ తేదీ సాయంత్రం జాగర్లమూడిలో శ్రీ సుందరయ్యగారిచే జండాప్రతిష్ఠావ జరిగింది అంగరంగ జరిగిన బహిరంగ సభలో శ్రీ సుందరయ్యగారు ఉపన్యసించారు

రాత్రి అన్నంభొట్లవారి పాలెంలో శ్రీ రానాయుడమ్మగారి అధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది శ్రీ సుందరయ్యగారు ప్రసంగించారు

అంతరం, పరుచూరు శాసనసభ నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ నరమారిశెట్టి వెంకటస్వామి చీరాల నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ, శ్రీ యం రామారావుగార్లు కూడా మాట్లాడారు

సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి ప్రజలు వచ్చారు పరుచూరు నుంచి 40 సైకిళ్లతో ఎర్రజండాలతో కొల్లావారిపాలెం పెదవారిపాలెం, జాగర్లమూడి, పోలూరు శ్యామలవారిపాలెంలగుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెం చేరారు

మిన్నపాలెంనుంచి 80 సైకిళ్ళతో ఎర్రజండాలతో ఊరేగింపు - తమ్మరజుపాలెంలగుండా ప్రచారం చేసుకుంటూ అన్నంభొట్లవారిపాలెంలో సభాస్థలికి చేరారు

సభానంతరం, బాగులపాలెం కే దొప్పలపూడి సుబ్బయ్య మెమోరియల్ ట్రస్టు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు, బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మండ మల్లిఖార్జునరెడ్డిగార్లు కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి గురించి మాట్లాడారు కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరారు

పాతపట్నం నియోజకవర్గంలో రు 2690 వాగ్దానం

పాతపట్నం, జనవరి 26

శ్రీకాకుళంజిల్లా పాతపట్నం నియోజకవర్గంలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి రు 2690 ల వాగ్దానం వచ్చింది

పాతపట్నం నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలసమావేశం ఈ నెల 20 వ తేదీన పాతపట్నంలో జరిగింది వివిధ ప్రాంతాలనుండి సుమారు 40 మంది కార్యకర్తలు హాజరయ్యారు

ఈ సమావేశానికి అధ్యక్షవర్గంగా శ్రీయుతులు లింగాల రాజారావు, పరదరాజులు, ధర్మారావుగార్లను యెన్నుకొన్నారు

తాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ ఎంహాద్రి శాంతిస్వరూపు నియోజకవర్గంలో పరిస్థితిని వివరించి, వెంటనే 13 ప్రాంతీయ ఆఫీసులు తెరవవలసిన అవసరాన్ని తెలిపారు ఎన్నికల నిధి కనీసం రు 5000 లు కావాలని విజ్ఞప్తి చేశారు

ఆ వెంటనే బోడూరు కార్యకర్తలు శ్రీ అన్నా రెడ్డిగారు రు 2000 లు వాగ్దానం చేశారు పాతపట్నం వాస్తవ్యులు శ్రీ ప్రఫుల కుమార్ పాణిగ్రాహిగారు ఒక సైట్టును ఎన్నికల కార్యక్రమం పూర్తి అయ్యేవరకు బహూకరించారు

ఇంకా ఈ క్రింది విధంగా వాగ్దానాలు వచ్చాయి

శ్రీ జె యస్ పట్నాయక్ అడ్వొకేట్ రు 300, శ్రీ లాభాల వరదరాజులు రు 100, శ్రీ పీట్టు ధర్మారావు రు 50, శ్రీ బి రామస్వామి 115, శ్రీ సత్యనారాయణ సింహాద్రిగారు రు 50, శ్రీ జేతగాడు మల్లేసు రు 25 లు మొత్తం రు 2690 లు

నియోజకవర్గ అభ్యర్థి శ్రీ దారపు గోవిందరాజులుగారు కిన్నెర రు గా 16 గురితో ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు

సభకు కొత్తూరు (శాసనసభ) నియోజకవర్గ అభ్యర్థి శ్రీ బొడ్డేపల్లి రసింహులుగారుకూడా హాజరయ్యారు

అగ్నిప్రమాదాలు

పెనుగొండ, జనవరి 24

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా పెనుగొండలో నేడు పగలు 10 గంటలకు దుడేవారిసందు, పంపన వారివీధిలో 18 కుటుంబములు నివసిస్తున్న యిళ్ళు కాలిపోయాయి రు నిరుపేదలు కిబస్తాల ధాన్యం, యిళ్ళల్లోవున్న వస్తువులు కలిసి ఇంచుమించుగా రు 3000/- విలువగల్గిన ఆస్తి నష్టమయింది గ్రామస్థులు సకాలంలో అగ్నిని ఆర్పివేశారు

వడలిలో

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా వడలి గ్రామములో 22వ తేదీ పగలు 1 గంటకు కళాయిలపేటలో అగ్నిప్రమాదం జరిగి 11 ఇళ్ళు కాలిపోయాయి ఫైర్ సర్వీసువారు వచ్చారు గాని ఇంజన్లు పనిచేయలేదు మొత్తం రు 5000 లు నష్టమయింది చిలకలూరి రామయ్య, కాసాని పోతరాజు గార్లు ఇళ్ళు కాలిపోయిన వారందరికి భోజనములు పెట్టారు

గుంటూరుపుగాకు కంపెనీలో పనిచేసే గుమస్తాలకు కనీసజీతం రు 80/- అని 1961 మార్చిలో కోర్టు ప్రకటన వెలువడింది కాని ఇంతవరకూ అమలుపరచలేదు కాలీజాలని జీతాలిస్తూ అదివారాలు కూడా పనిచేయించుకొనే కంపెనీలు చాలా వున్నాయి

పోరుమామిళ్ళలో 2,000 మంది వూరేగింపు

శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ నర్సింహారెడ్డిగార్ల విజయానికి కడపజిల్లా ప్రజల ఉత్సాహం

పోరుమామిళ్ళ, జనవరి 26

కడపజిలా సైదుకూరు నియోజకవర్గంలోని పోరుమామిళ్ళలో శ్రీ అజయఘోష్ చిత్రపటంతో రెండువేలమంది గొప్ప వూరేగింపు జరిపారు కడపజిల్లా ప్రజలు ప్రయితములుగా భావించే శ్రీ పై ఈశ్వరరెడ్డిగారినీ, శ్రీ పంజల నర్సింహారెడ్డి గారినీ గెల్పించటానికి జనసందోహం ఉత్సాహంగా కదులుతున్నది.

కడపజిల్లా సైదుకూరు నియోజకవర్గంలో జనవరి 15-21 తేదీలలో కలసపాడు పలుగురాళ్ళపల్లి, పోరుమామిళ్ళ, యిటూకులపాడు, సైదుకూరు, కనిపెంట గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల ప్రచార సభలు జరిగాయి కలసపాడు సభను కడపజిల్లా కమ్యూనిస్టు నాయకులు కడప పార్లమెంటు స్థానం కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షి శ్రీ ఈశ్వరరెడ్డిగారు ప్రారంభించారు శ్రీ పంజల లక్ష్మీనరసింహారెడ్డి (సైదుకూరు అసెంబ్లీ స్థానం కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి) అధ్యక్షత వహించారు బహిరంగసభకు చుటుపట్ల గ్రామాలనుండి సుమారు 3,000 మంది హాజరయ్యారు నేటి రాజకీయ పరిస్థితులను గురించి శ్రీ గజ్జల మల్లారెడ్డి, శ్రీ శేషయ్య సుబ్బారావుగార్లు ఉపన్యసించారు

18 వ తేదీన పోరుమామిళ్ళ బహిరంగసభ చాలా భారీయెత్తున జరుపబడింది సుమారు 5,000 మంది హాజరైన ఈ సభకు శ్రీ ఈశ్వరరెడ్డిగారు అధ్యక్షత వహించారు సభలో రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు, శాసన మండలి ప్రతిపక్షనాయకులు శ్రీ సుబ్బరామయ్యగారు మాట్లాడుతూ, కమ్యూనిస్టుపార్టీ బలంగావున్న ప్రదేశాలలో మతి కలహాలకు తావుండదనీ, మైనారిటీ హక్కులు జక్కా కమ్యూనిస్టుపార్టీ మాత్రమే రక్షించగలదనీ తెలిపారు

తర్వాత అభ్యర్థి శ్రీ నరసింహారెడ్డి గారు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గజ్జల మల్లారెడ్డిగారు మాట్లాడారు సభకు ముందు శ్రీ అజయఘోష్ చిత్రపటం రెండువేలమందితో వూరేగింపబడింది "శ్రీ ఈశ్వరరెడ్డికే మీ వోట్లు", "శ్రీ పంజల నర్సింహారెడ్డికే మీ వోట్లు" అని వారు నినాదాలు యిచ్చారు బ్యాండు వాయద్యాలు, డప్పులు వాయిద్యాలతో వూరేగింపు కోలాహలంగా సాగిపోయింది పోరుమామిళ్ళ చుట్టూరా ఎరు నంటికొ ఎ వూరేగింపుగా దీన్ని భావిస్తున్నారు

ఈ సభకు రసూలుపేట జేకుంట పేట రామాపురాల్లో, శంకవరం, కొట్టాల, కోడూరపల్లిపాడు గ్రామాల నుండి ఎర్ర జండాలతో ప్రతిధ్వనిస్తూ వచ్చిన అమలు లోనికి వచ్చిన యువకులు, పాటలు అమలు ఘటితంగా జేరి బహిరంగ సభకు పెంపు అలవ్యం గావడం తప్పనిసరి అవుతోన్నందు ఇప్పటికి పండుగ అవ్వాన్నులు గాఇచ్చి సొమ్మును (మామూలు మాదిరిగా వెనుకంటనే ప్రారంభమయ్యే 4 వాయిదాల జీతాల బిలులుగాగాక) ఒకేసారి ఆ బకాయిల చెల్లింపులో విరగ్గోసుకోడానికి అనుమతించాలి కుస్తుతం ఉద్యోగరాయుల్ వారి ప్రమోషన్ అవకాశాలకు గట్టిదెబ్బకలగగా, తేయగా దేటవారికి వుద్యోగా విచ్ఛదానికి చిలుతప్పిందే తిట్టూటోనుంటు నిజంధాల మాళ్ళిగ్రుసు అపు చేయింపవలెను జీతాలకు లేబర్ శోకు కూలి రేటు పెంపుదలకు, జీతంతో బారంత శెలవుకు, బోనస్ పెంకు అనుపు భత్యానికి, సెల జీతాలులశాశ్వత తాత్కాలిక ఉద్యోగాలలోకి ప్రవేశించడానికి అనవసరపు సరుపొయాం కొప్పంచేటటువంటివీ, 26 వ తేదీ మిక్కిలి జేసిన నిభాన్సులను అమలుపెట్టాలని ప్రభుత్వ ఉత్తర్వులను అమలు జరిపించవలెను పాతపడిపోయిన పోర్టు జంఖానాలకు బదులు స్థానాలు పోర్టు ఉద్యోగులకు కనీల విధాలుగా ప్రయోజకరమైన భవనాన్ని కట్టించవలెను పోర్టు

కలూరులో 1500 మంది ఊరేగింపు,

కిల్లూరు, జనవరి 26

కృష్ణాజిల్లా కలూరు నియోజకవర్గంలోని కిల్లూరు గ్రామములో ఈ నెల 26 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల బహిరంగసభ జరిగింది

అంతకుముందు చుట్టుపట్ల అనేక గ్రామాలనుంచి ప్రజలలో, డప్పులతో, ఎర్రజండాలతో ఊరేగింపుగా వచ్చారు 1500 మంది ఊరేగింపుగా పాల్గొన్నారు సభకు కల్లూరు బ్లాకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చింతలపూడి జగన్నయ్యగారు అధ్యక్షత వహించారు ఉపన్యాసకులను శ్రీ కట్టికొండ సురేష్‌బాబు సభికులకు పరిచయం చేశారు

తొలుత కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కట్టికొండ నాగేశ్వరారావుగారు మాట్లాడుతూ ఎన్నికలద్వారపడుతున్న కొడ్డిజిల్లాపరిషత్ అధ్యక్షుడు కాంగ్రెస్ అభ్యర్థి చేస్తున్న కుక్క వాగ్దానాలకు ప్రజలు మోసపోకూడదని వివరించారు

తరువాత శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుగుడు యెహెజీక్ గారు ఉర్దూలో మాట్లాడగా, శ్రీ సుంగపతిరావుగారు తెలుగులోనికి అనువదించారు శ్రీ మగ్గుంగారు కాంగ్రెస్ పాలలో ప్రజలు ఎలా బాధపడిందీ వివరించారు

ఎన్నికల్లో మేన ప్రజలపార్టీయో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు

తరువాత పార్లమెంటు అభ్యర్థి శ్రీ టి బి విఠల్ రావుగారు కాంగ్రెస్ దౌర్జన్యాలను నిరసించుతూ మాట్లాడారు తదనంతరం బుర్రకథ చెప్పబడింది

కాటూరులో 6000 మందితో సభ

కాటూరు, జనవరి 26

కృష్ణాజిల్లా కాటూరులో ఈ నెల 24 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఊరేగింపు, 6000 మందితో బహిరంగ సభ జరిగాయి శ్రీ దడుకుటి వెంకటనరసయ్యగారు సభ కధ్యక్షత వహించారు శ్రీమతి నాగళ్ళరాజేశ్వరమ్మగారు ఉపన్యాసకులను సభకు పరిచయంచేశారు

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శ్రీ బి యస్ ఆర్ అంజనేయశాస్త్రి, శ్రీ కడియాల గోపాలరావు, శ్రీమతి మానికొండ సూర్యావతి, శ్రీ మండల వెంకటస్వామిగార్లు ఉపన్యసించారు

ఉపన్యాసాల అంతరం జిల్లాపరిషత్ బుర్రకథ చెప్పారు గన్నవరం ప్రజా నాట్యమండలివారు 'చిద్విలాసవరు' నాటిక ప్రదర్శించారు

బోళ్ళపాడులో సభ

ఆంతకుముందు బోళ్ళపాడు గ్రామంలో ఊరేగింపు, సభ జరిగాయి ఊరేగింపు ముందు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శ్రీ కడియాల గోపాలరావుగార్లు నడచారు గ్రామకేంద్రంలో అరుణపతాకాన్ని ఆవిష్

కాంగ్రెస్ టిక్కెట్ దేశభక్తికి కాక ధనానికే ధారాదత్తం

దెందులూరు నియోజకవర్గాన్ని ఉదహరిస్తూ శ్రీ మోటూరు హనుమంతరావు నిశితవిమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

పెదపాడు, జనవరి 29

"జాతీయోద్యమంలో పాలొని దేశభక్తియుతంగా పనిచేసిన భారికి నేటి కాంగ్రెసు ఎన్నికల్లో పోటీచేయడానికి టిక్కెట్ యివ్వడంలేదు ఎవరు ఎక్కువడబ్బు ఎన్నికల్లో ఖర్చుపెట్టగలుగుతారో ఆలోచించి, అలాంటివారికే టిక్కెట్లు ఇస్తున్నది", అని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు, "విశాలాంధ్ర" ప్రధాన సంపాదకులు అయిన శ్రీ మోటూరు హనుమంతరావుగారు నిన్నరాత్రి ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ గారపాటి సత్యనారాయణగారు సభకు అధ్యక్షత వహించారు

ఏలూరు తాలూకా దెందులూరు నియోజక వర్గంలో ఎన్నికల ప్రచార సందర్భంగా పెదపాడు సెంటరు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యీ బహిరంగసభ ఏర్పాటు చేశారు తాలూకా రైతునాయకులు శ్రీ కొట్నిని పెదకాకాని గారు స్వాగతం చెప్పారు

వీరరంగుంటు, వసంతవాడ వాయుడు గూడెం, రాజుపేట, గోగుంట, పునుకొల్లు, ముప్పర్రు మొదలైన గ్రామాలనుండి ప్రజలు ఊరేగింపులతో సభకు వచ్చారు సభకు ఆకులేలకు పైగా హాజరయ్యారు అన్ని వర్గాల స్త్రీలు వెయ్యిమందికి పైగా సభకు రావటం ఒక ప్రత్యేకత

అంతకుముందు మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు సభకు కాంగ్రెసు అధ్యక్షత కట్టయ్యగారు ఉదయం ఏడింటికి లారీలు పంపినా, సభకు వచ్చినవారు 8 వేలకు లోపుగానే వుండగా, యీ సభకు ఇందరు రావడం ప్రజలకు ఆనందాన్ని కలిగించింది

దెందులూరు శాసనసభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి శ్రీ మొటపర్తి రామమోహనరావుగారు వేదికపైకి రాగానే, "రామమోహనరావుగారికే మన వోట్లు, "బిమలాదేవిగారికే మన వోట్లు అనే నినాదాలు మిన్నుముట్టాయి శ్రీ రామమోహనరావుగారిని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తోంది ఇక్కడ పార్లమెంటు నియోజకవర్గానికి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని శ్రీమతి కుమారి బిమలాదేవిగారు పోటీ చేస్తున్నారు

దెందులూరు నియోజకవర్గంలో వెనుకటినుండి కాంగ్రెస్ సంస్థకు పునాదులుగావుండి, ఆర్థికంగా నైతికంగా సహాయం చేస్తూ వచ్చిన అనేక మంది పెద్దలు నేడు స్వతంత్ర అభ్యర్థిని బలపరుస్తున్నారు

శ్రీయుతులు వేగుంట మూర్యప్రకాశరావు (భోగాపురం), వెలనాటి పద్మనాభం (కొవ్వలి), ముళ్ళపూడి శాస్త్రి, పెదపాడు పంచాయతీ సమితి అధ్యక్షులు వేగుంట దళరథరామయ్య, చలసాని రామమూర్తి, శ్రీగొగుంట విశాల పరపతిసంఘ అధ్యక్షులు కె నాగంటి వెంకట్రామయ్య, జాస్తి బాలగంగాధరరావు (పి కిడియం), మోటూరు సీతారామస్వామి (పునుకొల్లు), కె వేణుగోపాలం వంటి గార్లు వేదిక లంకరించారు

"గారపాటి చిన కృష్ణయ్యను ఓడిస్తాము" అనేది నియోజక వర్గంలో ప్రజానినాదమైంది ప్రజాసమస్యల పరిష్కారానికి, సక్రమ పరిపాలకు ఐక్య సంఘటన కావాలని కమ్యూనిస్టు పార్టీ యిచ్చిన పిలుపు, నేడు యీ నియోజక వర్గంలో ఆచరణలో అమలు జరుగుతోంది రాజకీయ భిన్నాభిప్రాయాలు లేకుండా ప్రజలు కలసి నేడు శ్రీ రామమోహనరావు, శ్రీమతి బిమలాదేవిగార్ల విజయానికి తీవ్రకృషి చేస్తున్నారు అన్ని పక్షాలవారు కలసి కృషిచేయటంతో, నియోజక వర్గంలోని ప్రజల్లో ఉత్సాహం యినుమడించింది

శ్రీమతి అన్నె అనసూయగారి నాయకత్వాన శ్రీమతులు గారపాటి కమల, పూర్ణచంద్రం, అక్కినేని ఇందుమతి, గుండవేని కోటమ్మగార్లు నియోజక వర్గంలోని అన్ని గ్రామాలు పర్యటించి, శ్రీమతి బిమలాదేవి శ్రీ రామమోహనరావుగార్ల విషయానికి కృషిచేస్తున్నారు వీరి ప్రచారానికి అయ్యే ఖర్చులన్నింటిని గ్రామాలలోని స్త్రీలు చందాలరూపంగా యిచ్చి సహాయపడుతున్నారు

శ్రీ హనుమంతరావుగారు సభలో ప్రసంగిస్తూ యిలా చెప్పారు

"ఐక్య సంఘటన ఏర్పరచాలని కమ్యూనిస్టులు కోరుకుంటారు ఈ సందర్భంలో యీ నేదికను చూసే ఇదే ఐక్య సంఘటన అనిపిస్తుంది అందుకు కృషి సల్పుతున్న వారందరికి ధన్యవాదాలు

"దేశసేవ, త్యాగం చేసే వారికి నేడు కాంగ్రెస్‌లో స్థానం లేకుండా పోయింది ఉదాహరణకు ఈ నియోజకవర్గంలోనే జాడండి స్వాతంత్ర్య సమరంలో ఎంతో కాలంగాపాల్గొని త్యాగాలు చేసిన డాక్టరు రంగయ్యగారికి నేడు టికెట్ లేదు ఈమధ్య చేరిన గారపాటి చినకృష్ణయ్యగారికి టికెట్ అంటే దేశభక్తికి కాంగ్రెస్ టికెట్ నిరాకరించబడ్డది డబ్బుకు టికెట్ దొరికింది ఈ పరిస్థితి నేడు యీనియోజకవర్గం ఒకచోటమాత్రమే కాదు, ఆంధ్రరాష్ట్రం మొత్తంగా నేడు ఇదేపరిస్థితి ఉంది స్వాతంత్ర్యోద్యమ రోజుల్లో జస్టిస్‌పార్టీలో ఉండి, కాంగ్రెసు మీటింగులు చెడగొట్టి, కాంగ్రెసువాదులను నానాహింసలు పెట్టిన మహారాజులకు, జమీందారులకు, బడాభూస్వాములకు నేడు కాంగ్రెస్ టిక్కెట్లు లభించాయి వీరి సహకారంతో సోషలిజం స్థాపిస్తామని, పేదల్ని ఉద్ధరిస్తామని చెప్పటం ఎంత హాస్యాస్పదమో ఆలోచించండి స్వాతంత్ర్యోద్యమంనాటి కాంగ్రెసు నేడు న్నది

"అందువల్లనే కమ్యూనిస్టుపార్టీ దేశాభివృద్ధికి అభివృద్ధి కాముకులంతా కలిసికృషి చేయాలని, అందుకు కమ్యూనిస్టుపార్టీతో డ్వాటు యిస్తుందని ప్రకటించింది ఆ విధంగానే అభివృద్ధి కాముకులైన స్వతంత్రులను బలపరుస్తోంది రాష్ట్రంలో సక్రమ పరిపాలన ఏర్పాటు చేయటానికి కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటు అభ్యర్థిని, శాసనసభ స్వతంత్ర అభ్యర్థిని గెలిపించాలి"

పదిహేను సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలు పన్నుల భారంతోనూ, ధరలపెరుగుదలతోనూ ఏవిధంగా బాధలు పడుతున్నదీ, పేదలపై ఎంతగా అదనపు పన్నుల భారం పడుతున్నదీ ప్రభుత్వం ప్రకటించిన లెక్కలనుండి శ్రీ హనుమంతరావుగారు ఉదహరించారు

అనంతరం అధ్యక్షులు శ్రీ సత్యనారాయణగారు ప్రసంగిస్తూ, పశ్చిమ గోదావరిజిల్లాలోని 16నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు నిలబడ్డవారిలో యిద్దరుమాత్రమే స్వాతంత్ర్యోద్యమంలో కృషిచేసినవారని తెలియజేశారు

ఈనియోజకవర్గ అభ్యర్థి శ్రీ కత్తయ్యకొణికి, జాలిపూడి గ్రామాలలో కక్షలు పెట్టి గ్రామాల్లో శాంతిలేకుండా చేసిన వ్యక్తినీ, ఈ తగాదాలవల్లనే జాలిపూడిలో పోలీసుల కాల్పులకు యిద్దరు హరిజనులు చనిపోయారన్నారు కూటికి లేక పస్తులుంటున్న వ్యవసాయ కూలీలు, ఈతగాదాల వలన నేడు పోలీసుల ఖర్చులక్రింద రెండువేల రూపాయలు భరించవలసి వస్తోందని తెలియజేశారు

స్వతంత్ర అభ్యర్థి శ్రీ రామమోహనరావుగారు దెందులూరు గ్రామంలో గత పదిహేను సంవత్సరాలనుండి గ్రామ బాగోగులకు, అభివృద్ధికి ఏవిధంగా కృషిచేస్తున్నదీ వివరించారు

శ్రీ రామమోహనరావు శ్రీమతి బిమలాదేవిగార్ల విజయానికి కృషి చేస్తున్నవారందరికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు

రాష్ట్రబుర్రకథ దళంవారు "అమర వీరుడు" బుర్రకథ చెప్పారు

సోషలిజంమీదనేప్రపంచ భవిష్యత్తు ఆధారపడింది

వారణాసి ఎన్నికలసభలో భారతకమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి సి జోషి ఉద్ఘాటన

వారణాసి, జనవరి 28

ప్రపంచ భవిష్యత్తు సోషలిజంమీదనే ఆధారపడి ఉందనీ, కమ్యూనిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాలద్వారానే నిజంగా చెప్పుకోదగిన సోషలిజం ఏర్పడుతుందనీ భారత కమ్యూనిస్టు నాయకుడు శ్రీ జోషి నేడిక్కడ జరిగిన ఒక ఎన్నికల సభలో అన్నారు

ప్రజలు రాజకీయ చైతన్యం పొందిన కొలదీ, సోషలిజంవైపు వారు ఆకర్షించబడతారని అన్నారు

14 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన అనంతరం సోషలిజమే తన ధ్యేయమని నినాదం యిచ్చినప్పటికీ ధనికులకు-పేదవారికి మధ్య అంతరం తగ్గలేదు సరికదా అనేక రెట్లు పెరిగిందనీ, అంతేకాక ఆఫీసులాభార్జన, అవినీతి, లంచగొండితనం, నిరుద్యోగం, అరక్షితపరిస్థితి పెరిగిపోయాయనీ అన్నారు

జాతీయ వ్యతిరేక కార్యకలాపాలను సాగించుతూండనీ, విదేశాల పట్ల విధేయతెల్లిస్తూఉంటుందనీ కమ్యూనిస్టుపార్టీపై చెయబడే ఆరోపణలను శ్రీ జోషి ఖండించారు ఇతర రాజకీయపార్టీలు ఇటువంటి ఆరోపణలుచేయడంద్వారా తమ స్వప్రయోజనాలను నెరవేర్చుకోజాస్తున్నాయనీ అన్నారు ఈ ఆరోపణల గనుక నిజమైతే కమ్యూనిస్టు పార్టీ దేశంలో రెండవ ప్రధాన రాజకీయ పక్షంగా, ప్రతిపక్ష పార్టీగా అభివృద్ధి చెందిఉండేది కాదన్నారు

చైనాతోసహా ఏ విదేశం భారతదేశంపై దండయాత్ర జరిపినప్పటికీ, భారతదేశ భౌగోళిక భద్రతను కాపాడుకోవడంలో ఇతర పార్టీలతో కమ్యూనిస్టుపార్టీ చేతులు కలుపుతుందనీ శ్రీ జోషి స్పష్టంచేశారు

భారతదేశ విదేశాంగ విధానాన్ని సమర్థించుతూ శ్రీ జోషి ఇంకా ఇలా అన్నారు "కొన్ని రాజకీయ పక్షాలు బలప్రయోగంచేసి చైనా దురాక్రమణను పారద్రోలాలని అంటున్నాయి ఆవిధంగా చేస్తే మనదేశం అనేక చిక్కుల్లో పడుతుంది ఇటువంటి పార్టీలు దేశంలో అరాజకాన్ని, విచ్ఛిన్నకర పరిస్థితిని తీసుకువస్తాయి

ఈ ఎన్నికలలో కాంగ్రెసును బలపరచవలసిందనీ, అభివృద్ధి నిరోధక పార్టీలు, కుల, మతతత్వ పార్టీలు ఇచ్చే నినాదాలు చూసి మోసపోవద్దనీ శ్రీ జోషి విజ్ఞప్తి చేశారు

స్వతంత్రపార్టీ, జనసంఘం లాంటి పార్టీలు భారతరాజకీయజీవితంలో విషబీజాలవంటివనీ, ఈ పార్టీలను ఎంత త్వరలో తుడిచిపెడితే దేశ భవిష్యత్తు అంతక్షేమంగా ఉంటుందనీ అన్నారు

డోర్నకల్లులో కాంగ్రెస్ దౌర్జన్యం

మానుకోట, జనవరి 27

వరంగల్లుజిల్లా మానుకోటతాలూకా డోర్నకల్లు పట్టణంలో నిన్న గండి సత్తెం నాయకత్వాన ముప్పదిమంది కాంగ్రెసువాదులు శ్రీ ఆవుల అర్జున్‌ను విపరీతంగా కొట్టారు మరో ఇద్దరికి కూడా దెబ్బలు తగిలినవి శ్రీ ఆవుల అర్జున్ పంచె, చెప్పులు, కండువా, కొంత పైకం కూడా లాక్కున్నారు పండ పెట్టి త్రొక్కారు

శ్రీ ఆవుల అర్జున్ యన్నారంనుండి మానుకోటకు పోవాలని డోర్నకల్లు రైల్వేస్టేషన్‌కు వస్తుండగా ఈ ఘటన జరిగింది

వీరు, మరో పదిమందిస్వతంత్రఅభ్యర్థి శ్రీ జన్నారెడ్డి జనార్దనరెడ్డి గారి పక్షాన ఎన్నికలప్రచారం చేస్తున్నందుకు యీవిధంగా చేశారు

నిన్న దాదాపు 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆమనుగల్లులో స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల ఆఫీసుపై దాడిచేశారు రాళ్ళురువ్వారు ఫలితంగా గలుగురికి దెబ్బలు తగిలినవి బంద వెంకయ్యగౌడ తలపగిలింది పోలీసుఅధికార్లు విచారణ ప్రారంభించినట్లు తెలుసుంది

ముస్లిం వోటర్లకు మంత్రితరపున 'బిర్యానీ'

మానుకోట, జనవరి 26

వరంగల్లుజిల్లా డోర్నకల్లునియోజకవర్గంలో మానుకోట పట్టణ "కంకరబోడు" ముస్లిం వోటర్లకు కాంగ్రెస్ ఎన్నికలఆఫీసులో యీరోజున నియోజకవర్గ కాంగ్రెస్‌అభ్యర్థి, మంత్రిఅయిన శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారి పక్షాన బిర్యాని వండించి పెట్టించారు

ముస్సూరిలో రెండురోజులుగా రెండడుగుల ఎత్తున మంచు పడింది.

* * *

జగ్రామ్‌లో బాలా లజపతిరాయ్ యూనివర్శిటీని నెలకొల్పాలని కేంద్ర మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు

భద్రతా సంఘంలో కాంగోపై చర్చకు అదౌలా నిరసన

లాగోస్, జనవరి 28

కాంగో విషయమై భద్రతా సంఘంలో చర్చజరగాలని సోవియట్ ప్రభుత్వం తీసుకున్నచొరవకు కాంగో కేంద్ర ప్రభుత్వ ప్రధాని సిరిల్ అదౌలా నేడిక్కడ నిరసన ప్రకటించారు

లుముంబా అనుచరుడు ఆంటోయినీ గిజెంగాను అరెస్టు చేయలేదనీ, ఆయన రక్షణకోసమే పోలీసు బందోబస్తులో వుంచామనీ చెపారు

లాగోస్‌లో జరుగుతున్న కొన్ని ఆఫ్రికాదేశాల సమావేశంలో పాల్గొనడానికి అదౌలా వచ్చారు సోవియట్ ప్రభుత్వ ప్రతిపాదనకు నిరసన తెలుపుతూ ఐరాస కార్యదర్శికి ఒక తంతి పంపామన్నారు దీనికి కారణం తన ప్రభుత్వాన్ని ముందుగా సంప్రతించకపోవడమే నన్నారు

సోవియట్ యూనియన్ కోరిక మీద వచ్చే మంగళవారంనాడు కాంగో వ్యవహారాన్ని చర్చించడంకోసం భద్రతా సంఘం సమావేశమవుతుంది ఈ సోవియట్ ప్రతిపాదనను వ్యతిరేకించడంకోసం తానే స్వయంగా న్యూయార్కు వెళుతున్నానని అదౌలా చెప్పారు

కాంగోపై ఐరాస చర్చ సమస్య

ఐరాస జనవరి 28

కాంగోపై ఐరాస భద్రతాసంఘం చర్చ జరపాలన్న సోవియట్ ప్రతిపాదనకు కాంగో ప్రధాని సిరిల్లా అదౌలా వ్యతిరేకించడంతో సోవియట్ ప్రతిపాదనకు మరికొంత వ్యతిరేకత పెరిగిట్లు తెలుస్తున్నది

చర్చపూర్తిగా రద్దుఅయ్యేఅవకాశం కూడ లేకపోలేదని కొందరు ఐరాస ప్రతినిధులు అంటున్నారు

సోవియట్ ప్రతిపాదనకు గత ఆదివారంనాడు అదౌలా తన నిరసన తెలియజేశారు

కాంగోలో ఇప్పుడున్న పరిస్థితి దృష్ట్యా చర్చ అవసరం లేదని అధికసంఖ్యాక ఐరాస సభ్యులు భావిస్తున్నారని "రాయిటర్" విలేకరి తెలియజేస్తున్నారు

సోవియట్ ప్రతిపాదన ప్రకారం భద్రతాసంఘసమావేశం వచ్చే మంగళవారం జరుగుతుందని అధ్యక్షుడు పాట్రిక్ డీన్ కబురంపారు కాంగోపై చర్చ ఎలా జరపాలి అనే అంశంపైన రేపు సోమవారం చర్చ జరుగుతుంది ఎజెండాపైన వోటింగు జరుగుతుంది బహుశా సోవియట్ ప్రతిపాదనకు మెజారిటీ వోట్లు రాకపోవచ్చునని భావించబడుతోంది

సోవియట్ ప్రతిపాదనను ఘనా, రుమేనియా, అరబ్‌రిపబ్లిక్‌లు బలపరిచాయి.

ఐరాస, కాటంగా పోరుకు అపోహలే కారణమట

షోంబే ప్రసంగం

ఎలిజబెత్‌విల్లే, జనవరి 28

తన సేనలకు, ఐరాస బలగాలకు రెండుసార్లు జరిగిన యుద్ధానికి అపోహలే కారణమని షోంబే గతరాత్రి ఒక విందులో అన్నారు

ఐరాసలో కాంగో బలగాలకు సర్వసైన్యాధిపతిగా పనిచేసి రిటైర్ అవుతున్న సీన్ మేకియోన్ గౌరవార్థం విరిక్‌దళం ఏర్పరచిన విందులో ప్రసంగిస్తూ కాటంగా ప్రతినిధులు, ఐరాస ప్రతినిధులు సంభాషణలు జరపడానికి 'ఒక గ్లాసు కలిసి పుచ్చుకోనడానికి' క్రమం విడవకుండా కిలుసుకొంటున్నారని షోంబే చెప్పారు

అపోహలుప్రక్కకుపెట్టబడ్డాయని, స్నేహసహకారం అప్పుడే ప్రారంభమైందని ఆయన అన్నారు ఈ సమావేశాలను సాధ్యంచేసేందుకు ఐరాస పౌర అధిపతికి ఆయన కృతజ్ఞత చెల్లించారు సమావేశాలు ముందే ఏర్పాటు చేసివుంటే గత సంవత్సరం యుద్ధంజరిగివుండేది కాదని, సెప్టెంబరులోను, డిసెంబరులోను జరిగిన యుద్ధాలకు అపోహలే కారణమని ఆయన అన్నారు ఐరాసతో స్నేహసహకారాలను తాము కొనసాగించాలని కోరుతున్నామని అన్నారు

విందుకు హాజరైన విరిక్ సైనికాధికార్లనుద్దేశించి ఆయ నిలా అన్నారు "కాటంగా విడిచిపెట్టే సమయం వచ్చినప్పుడు మా దగ్గర స్నేహపూర్వకంగా కలవు తీసుకొంటారని, కొంతమంది మిత్రులుగా మళ్ళీ కలుసుకొందామని ఆకాంక్షిస్తారని నేను ఆశిస్తున్నాను'

భారత దేశంలో పర్యటించుతున్న ఆరబ్‌రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు అమీర్ ఎర్నాకుళంనుండి బెంగుళూరు వెళ్లారు

గోవాను ప్రత్యేక రాష్ట్రంగా చేయాలి

అఖిలగోవా రాజకీయమహాసభ తీర్మానం

పాంజిమ్, జనవరి 29

గోవాలో ప్రస్తుతం జరుగుతున్న కేంద్ర పరిపాలనను సాధ్యమైంతవెంటనే అంతంజేసి గోవాను ఒక ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటిస్తూ పార్లమెంటు ఒకబిల్లును ఆమోదించాలని కోరారు మడగావోలో జరిగిన అఖిల గోవా రాజకీయ సభలో ఈ తీర్మానం ఆమోదించారు

భారతదేశంలోని ఇతర అన్ని రాష్ట్రాలలోవలెనే గోవాలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటారనీ, ఈతీర్మానంలో తెలియజేశారు నగర్ హవేలీ పరిపాలనాధికారిగా ఇదివరకు పనిచేసిన డాక్టర్ ఆంటోనియో ఫుర్‌తాడో సమావేశపరిచారు ప్రస్తుతం పనిచేయకుండా ఉన్న గోవా రాజకీయ సదస్సు కార్యదర్శి శ్రీ జార్జి వాజ్ ఆధ్వర్యం వహించారు

సభా ప్రారంభంలో డాక్టర్ ఫుర్‌తాడో ముందు తమ ప్రసంగాన్ని పోర్చుగీసు భాషలో ప్రారంభించేసరికి సభలో కలకలం బయలుదేరింది ఆ తరువాత ఆయన కొంకణి భాషలో మాట్లాడారు

జగ్గయ్యపేట ఆర్.టి.సి.డిపో టెండర్లలో కుంభకోణం?

జగ్గయ్యపేట, జనవరి 25

జగ్గయ్యపేట ఆర్ టి సి డిపో నిర్మాణానికి వచ్చిన టెండర్లలో తక్కువ టెండరు పెట్టినవారికి కాంట్రాక్టు యివ్వలేదనీ ఈ విషయంలో కొంత తెరవెనుక భాగవతం జరిగిందని తెలుస్తోంది

ఈ డిపో నిర్మాణానికి రు 1 లక్ష 20 వేలకు ఒక టెండరు, రు 1,37,000 లకు మరొక టెండరు వస్తే ఈ రెండవ టెండరును ఆర్ టి సి అధికారులు ఆమోదించినట్లు తెలుస్తుంది కంట్రాక్టర్లకు, ఉద్యోగులకుమధ్య ఏదో లాలాచీ జరిగి ఉంటుందని, దీనిపై అన్యాయం జరిగిన వారు కోర్టుకు ఎక్కవచ్చునీ తెలుస్తుంది

ఇక్కడ డిపో ఎంతో అవసరంగా నిర్మించవలసి ఉన్నది ఈ లావాదేవీల వలన ఈ డిపో నిర్మాణం ఆలస్యం కావచ్చునని, ఆర్ టి సి కార్మికులు ఆందోళన చెందుతున్నారు (వి. వి)

1962 ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

హైద్రాబాద్, జనవరి 29

టెప్‌రైటింగ్, షార్టుహాండ్, ఎక్కౌంటెన్సీ, ఇంజనీరింగ్, వ్యవసాయం, చేనేత, మున్నగు అంశాలలో లోయర్ హయ్యర్ గ్రేడ్సు పరీక్షలు ఏప్రిల్ 25 వ తేదీన జరుగుతాయి

దరఖాస్తులు తీసుకోనే ఆఖరిగడువు ఫిబ్రవరి 20వ తేదీ లేట్ ఫీజుతో కిట్టే తేదీ మార్చి 7

నిముషానికి 30 మాటలు చొప్పున టెప్ రైటింగ్ పరీక్షకు, 80 మాటలు చొప్పున షార్ట్‌హాండు పరీక్షకు పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రంలో హాజరై, ఉత్తీర్ణులు కానివారు లోయర్ గ్రేడ్ పరీక్షకు హాజరుకావచ్చు అంతకుమించి పరీక్షలకు హాజరైనవారు హయ్యర్ పరీక్షలకు హాజరుకావచ్చు

నేపాల్లో భారత వ్యతిరేక ప్రదర్శనలు

కాఠ్మండూ, జనవరి 28

భారత రిపబ్లిక్ దినోత్సవంనాడు భరత్‌నగర్ వద్ద కొందరు నేపాల్ పౌరులు భారత అసిస్టెంటు కమిషనర్ కార్యాలయంవద్ద భారత వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు

నేపాల్ జాతీయ వ్యతిరేకచర్యలకు భారతదేశం స్థావరంగా ఉపయోగపడుతున్నదని ఈ ప్రదర్శకుల ఫిర్యాదు

ఇలాంటి ప్రదర్శనే అదేరోజున నేపాల్ రాజధాని కాఠ్మండూలో కూడ జరిగి విషయం పాఠకులకు విదితమే

ఈప్రదర్శనల్లో పోలీసులు జోక్యం కలిగించుకోలేదు ప్రదర్శనలు జరిగినప్పటికీ,రిపబ్లిక్ దినోత్సవాల కేలాంటి భంగం కలుగలేదు

ఇండోనీషియా బలాధిక్యం

తక్కువ అంచనావేయరాదని సైన్యాధిపతి హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 28

తమబలాన్ని తక్కువ అంచనా వేయడం ఎవరైనా పొరపాటవుతుందని ఇండోనీషియాసైన్యాధిపతి జనరల్ అహమ్మద్ జాని జకార్తాలో అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రతినిధితో ప్రసంగిస్తూ జాని ఇలా అన్నారు

"పశ్చిమ ఇరియన్ ప్రాంతంలో ఇండోనీషియా గస్తీ చర్యలను పెంచుతుంది

సోమలిస్టు దేశాలు ఇండోనీషియాకు 500 డాలర్లు విలువచేసే పైనికి సహాయం చేస్తామని మాట ఇచ్చాయి

పశ్చిమ ఇరియన్‌లో యింతవరకు ఇండోనీషియా సైనికులు ప్రవేశించలేదు

ఇండోనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో ఇలా అన్నారు

"పశ్చిమ ఇరియన్ సమస్యకు శాంతియుత పరిష్కారం నేటి పరిస్థితుల్లో కష్టం అయినప్పటికీ, మేము ప్రశాంతంగా మా కోర్కెన్నీ, ఆవేశాన్ని అదుపులో పెట్టుకోవలసిఉంది శాంతియుతంగా పరిష్కారమయ్యే వీలుంటే అందుకున్న అన్ని అవకాశాలను ఇండోనీషియా వినియోగించుతుంది

ప్రమాదంలో పడ్డ బ్రిటన్ ప్రతిష్ఠ

లేబర్ పార్టీ ప్రతినిధి హెచ్చరిక

మాంచెస్టర్, జనవరి 28

అంగోలా, కాటంగా, రొడీషియాల్లో మైనారిటీవర్గమైన శ్వేతజాతి వారి ప్రయోజనాలకొరకు తాపత్రయపడడంవల్ల ఆఫ్రికాదేశాల్లో బ్రిటన్ ప్రతిష్ఠ ప్రమాదంలో పడిందని లేబర్ పార్టీ ప్రతినిధి జేనిస్ హేలీ నేడు అన్నారు

రొడీషియాపట్ల బ్రిటిష్ ప్రభుత్వం తన ప్రస్తుత వైఖరి మార్చుకోకపోతే దక్షిణాఫ్రికాలో వలెనే రొడీషియాలో కూడా శ్వేతజాతి పెద్ద చిక్కుల్లోపడుతుందని ఆయన హెచ్చరించారు

పశ్చిమ ఇరియన్ తనదని ఇండోనీషియా అనరాదట

నెదర్లెండ్స్ వాదన

హేగ్, జనవరి 28

పశ్చిమ ఇరియన్‌పైన తక్కువ హక్కును ముందుగా గుర్తించాలని ఇండోనీషియా చెబుతున్నంత కాలం సంప్రతింపులకు అవకాశం లేదనీ అమెరికాలో నెదర్లెండ్స్ రాయబారి వాన్ జీయోరస్ నేడిక్కడవాదించారు పశ్చిమఇరియన్ ఇండోనీషియాకుఅప్పగించేందుకే సంప్రతింపులని ఇండోనీషియా చెప్పడాన్ని డచ్చి ప్రభుత్వం అంగీకరించదని జీయోరస్ చెప్పారు

ఈ సమస్యపై ఐరాస కార్యదర్శి యూథాంట్ ప్రయత్నాలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదన్న ఇండోనీషియా విదేశాంగమంత్రి సుబాంద్రియో ప్రకటనపైన వ్యాఖ్యానించడానికి జీయోరస్ నిరాకరించారు

నెదర్లెండ్స్, ఇండోనీషియాల రాయబారులిద్దరే చర్చలు జరపడంవల్ల ప్రయోజనం లేదనీ, చర్చల సందర్భంలో మరో మధ్యవర్తి అవసరమనీ, ఆఫ్ఘానిస్థాన్‌లో యూథాంట్ తగినవాడని కూడా ఆయన వెల్లడించారు

పశ్చిమ ఇరియన్ విముక్తికైపోరు ఆత్మరక్షణకే

ఇండోనీషియా స్పష్టీకరణ

వాషింగ్టన్, జనవరి 28

పశ్చిమఇరియన్‌పై దాడి చేయవలసివస్తే ఆచర్య ఆత్మరక్షణకై తీసుకొనే చర్య మాత్రమే అవుతుందని ఇండోనీషియా నేడొక ప్రకటనలో వివరించింది

వాషింగ్టన్‌లోని ఇండోనీషియా దౌత్యకార్యాలయం విడుదల చేసిన ప్రకటన ఇంకా ఇలా తెలియజేసింది

శాంతియుత పరిష్కారానికే ఇండోనీషియా ప్రాధాన్య మిస్తుంది

సక్రమంగా, న్యాయబద్ధంగా ప్రవర్తించాలని నెదర్లెండ్స్‌కుఇండోనీషియా విజ్ఞప్తి చేస్తున్నది

ఇండోనీషియా జాతిని విచ్ఛిన్నం చేయాలని హాలెండ్ ప్రయత్నాలు చేస్తున్నది

పశ్చిమ ఇరియన్‌లో డచ్చివారొక "కాన్సెంట్రేషన్ క్యాంపు"ను నిర్వహిస్తున్నారు డచ్చివారి వలస విధానంతో ఏకీభవించనివారిని పశ్చిమ ఇరియన్‌నుండి వెళ్ళగొడుతున్నారు

పశ్చిమ ఇరియన్‌ను విముక్తి చేసేందుకు ఇండోనీషియా బలప్రయోగం చేయవలసివస్తే అది ఆత్మరక్షణ చర్యమాత్రమే అవుతుంది ఎందుకంటే ఆచర్య ఇండోనీషియా రక్షణ, ప్రాదేశిక సమైక్యతలను కాపాడుకోవేందుకు తలపెట్టినదే ఈ రెంటికీ ప్రస్తుతం నెదర్లెండ్స్ తన వైఖరిద్వారా భంగం కలిగిస్తున్నది

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో శ్రీ పాపిరెడ్డి పర్యటన

ఎర్రగొండపాలెం, జనవరి 19

కర్నూలుజిల్లా ఎర్రగొండ పాలెం నియోజకవర్గ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గోసు పాపిరెడ్డిగారు, జనవరి 7వ తేదీనుండి 13 వ తేదీవరకు చాపలమడుగు, కొత్తపల్లె, నాయుడుపాలెం, రాపాకొండ, యర్రపాలెం, రంగనపాలెం గ్రామాలలో పర్యటించారు గ్రూపుమీటింగులు పెట్టారు రైతులకు చిన్నవ్యాపారస్తులకు, కూలీలకు, చిన్నపుద్యోగులకు సహాయపడే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు, అసెంబ్లీకి పూల సుబ్బయ్య, పార్లమెంటుకు శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డిగార్లను గెల్పించి, తద్వారా కాంగ్రెస్ గుత్తాధికారాన్ని బ్రద్దలు కొట్టాలని పుద్బోధించారు ప్రజానీకం చాలా పుత్సాహంతో ముందుకువచ్చి కమ్యూనిస్టు పార్టీని గెలిపించాలి అని చాలా కుతూహలముగా యున్నారు

కవాడిగూడకమ్యూనిస్టు ఎన్నికల కార్యాలయం

హైదరాబాద్, జనవరి 19

నిన్న సాయంకాలం హైదరాబాద్ కవాడిగూడ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది మఖీరాబాదు నియోజకవర్గ కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎన్ సత్యనారాయణరెడ్డిగారి అరుణపతాకం యెగురవేశారు శ్రీ రెడ్డిగారు పుష్కలమిస్తూ కాంగ్రెసుగుత్తాధికారాన్ని బద్దలు కొట్టవలసిన ఆవశ్యకతను గుర్తింపజేశారు

మొదట బస్తీకమిటీ కార్యదర్శి శ్రీ బి సోమలింగంగారు యెర్రజండా ప్రాముఖ్యతను తెలియజేశారు

మధిర బి డి వో చే కాంగ్రెసు ప్రచారం

మధిర, జనవరి 20

ఖమ్మంజిల్లా మధిర పంచాయతీ సమితి అధ్యక్షుడు శాసనసభకు పోటీ చేస్తున్నందున, ఆయన తరపున మధిర బి డి వో కాంగ్రెసు ప్రచారం చేస్తున్నారు

ఎరువులు అడిగినా, తక్కావీ అప్పులు అడిగినా, సమితి స్థాయి సంఘం మంజూరు చేస్తే తన అభ్యంతరం లేదని చెప్పే బి డి వో, గ్రామాలకు వెళ్ళి "రోడ్లు వేయిస్తాం, సబ్సిడీలిస్తాం" అని ప్రజలకు చెప్పి కాంగ్రెసుకువోటువేయించచూస్తున్నాడు ఈ మధ్యనే మధిర బ్లాకులోని బనిగండ్లపాడు గ్రామానికి వెళ్ళి రెండురోజులు మకాంచేసి ప్రజలకు అనేక వాగ్దానాలు చేశాడు ఈ బ్లాకులోని పెద పంచాయతీల అధ్యక్షులన ఇతడు ఏస్థాయీసంఘంలోకీ తీసుకోలేదు ఆ గ్రామాలకు ఎట్టి సౌకర్యాలు కలిగించలేదు

మేడపాడు కమ్యూనిస్టు కార్యకర్తలపై కేసు

పాలకొల్లు, జనవరి 26